


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 6 జూన్ 2025 | 14 పేజీలు


# రైతన్నకు భారామాయే...
# భూమాతకు వేదానాయే...!



- అధిక ధరలు ఓ పక్క,అందుబాటులో లేకపోవడం మరోపక్క
- పచ్చి రొట్ట విత్తనాలు,ఎరువులు అందక అన్నదాతల ఆందోళన



**సూర్య,రాయికల్**

తొలకరి పలుక రించే ముందు..పుడమి తల్లి పులకరించే టప్పుడు..భూమాతకు వందనం చేసి,అన్నదాతలు హలాలు పట్టి పొలాలు దున్నె సమయాన,పుడమి తల్లికి నైవేద్యంగా,భూసారం పెంచడానికి పచ్చి రొట్ట ఎరువులను వెద్దామంటే అన్నదాతలకు కొందమంటే కొరివి, వేద్దామంటే రైతన్నకు భారమై,రసాయన ఎరువుల వల్ల భూమాతకు ఆవేదన మిగులనుందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.



2లో

## మూడు నెలలలోగా ఇందిరమ్మ
# ఇండ్లు పూర్తి చేయాలి

- ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- నిర్మాణాలకు ఇసుక ఉచితం
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- అర్హత గల వారికే ఇండ్లు మంజూరు చేసిన కలెక్టర్‌కు లబ్ధిదారుల కృతజ్ఞతలు



**సూర్య రాజన్న సిరిసిల్ల**

ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు మూడు నెలల్లోగా నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు.

గురువారం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన సిరిసిల్ల నియోజకవర్గంలోని ఆయా మండలాల లబ్ధిదారులు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపేందుకు విచ్చేయగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ వీరితో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. పేదలు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తుందని (మిగతా 2లో)



## కొండగట్టు వద్ద
# రోడ్డు ప్రమాదం



- ఆరుగురికి తీవ్ర గాయాలు
- మూడేళ్ల బాలుడు మృతి

**సూర్య మల్యాల**

కొండగట్టు వద్ద గురువారం తెల్లవారి జామున పెళ్లి బృందం కారుకు ప్రమాదం జరిగి ఒకరు మృతి చెందడంతో పెళ్లి నిలిచిపోయిన విషాద సంఘటన మల్యాల మండలం కొండగట్టు వద్ద చోటుచేసుకుంది వివరాల్లోకి వెళ్తే మహారాష్ట్ర లోని నాందేడ్ నుండి (మిగతా 2లో)







# మన నుంచే మార్పు ప్రారంభం కావాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఏక్ పెడ్ మాకేనామ్ కార్యక్రమంలో మొక్కలు నాటిన కలెక్టర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

సమాజంలో మనం ఆశిస్తున్న మార్పు మన నుంచే ప్రారంభం కావాలని, మనం ముందు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని, చెత్తను సెగ్రిగేట్ చేయాలని (మిగతా 2లో)



# రైతన్నకు భారామాయే... భూమాతకు వేదానాయే...!

సూర్య,రాయికల్

**- భూసారం మెండుగా... రైతన్నకు అండగా.**

భూసారం ఎంతగా పెరిగితే అందులో మనం పండించే పంటలు అంతగా దిగుబడిని అందిస్తాయి.నేటి కాలంలో వాడే ఎన్నో రకాల రసాయన మందుల వలన భూమి సారవంతత తగ్గుతుంది.దానితో పంట తక్కువ దిగుబడి వస్తుంది.వీటిని వీలైనంత తక్కువ వాడుతూ రసాయన ఎరువులు ప్రత్యామ్నాయంగా పచ్చిరొట్టను ఉపయోగిస్తున్నారు. చాలామంది శాస్త్రవేత్తలు కూడా వీటి వినియోగాన్ని పెంచాలంటూ సూచిస్తున్నారు.ఈ పచ్చిరొట్ట ఎరువులు వేయడం వల్ల పంటలకు చాలా ప్రయోజనాలు ఉన్నాయి.పచ్చరొట్ట ఎరువులను భూమికి రెండు విధాలుగా అందించవచ్చు.పచ్చిరొట్ట ఎరువులుగా,పచ్చిఆకు ఎరువులు గా వాడుతున్నారు.పచ్చిరొట్ట ఎరువులు జనుము,జీలుగు,పెసర, అలసంద వంటి పంటలను పూత వరకు పెంచి ఆ తర్వాత నెలలో కలిపి దున్నడాన్ని పచ్చిరొట్ట ఎరువులు అంటారు.పచ్చి ఆకు ఎరువులు కానుగ, గ్లైరిసిడియా,అవిశ,సీమతంగేడు,వెంపలి వంటి మొక్కల ఆకులను కోసుకొచ్చి పొలంలో తొక్కి వేయడాన్ని పచ్చి ఆకు ఎరువులు అంటారు.నేల భౌతిక స్థితి మెరుగుబడి,భూమి గుల్లగా మారి నేలలోకి నీరు ఇంకే గుణం పెరుగుతుంది.నేలలో సేంద్రియ పదార్థం వేయడం వల్ల సూక్ష్మజీవుల వృద్ధి చెందుతాయి.జీవ రసాయనిక చర్యల వల్ల నేల సారం పెరుగుతుంది.నేలలో లభ్యం కాని రూపంలో ఉన్న అనేక పోషకాలను లభ్య రూపంలోకి మారుస్తాయి. భూమిలో రసాయన ఎరువులు వేసినప్పుడు వాటి లభ్యత పెరగడానికి పచ్చిరొట్ట ఎరువులు ఉపయోగపడతాయి.జీలుగు,జనుము,పిల్లిపెసర వంటి పైర్లు వేసినప్పుడు వీటి వేర్లు ఎక్కువ లోతుకు వెళ్లడం వల్ల భూమిలోపలి పొరల్లో నిక్షిప్తమైన అనేక పోషకాలను తెచ్చి పంటకు అందిస్తాయి.పప్పు జాతి పంటల వల్ల రైజోబియం అనే బ్యాక్టీరియా గాలిలోని నత్రజనిని స్థిరీకరిస్తాయి.భాస్వరం,గంధకం వంటి పోషకాల లభ్యత గణనీయంగా ఉంటుంది.పచ్చి రొట్ట పైర్లు ఎరువులగానే కాకుండా పశువులకు మేతకుగాను ఉపయోగపడుతుంది. అటు భూసారం పెంచే విధంగా ఇటు రైతన్నలకు అధిక దిగుబడి నిచ్చే పంటలుగా పచ్చిరొట్ట ఎరువులు అండగా నిలుస్తున్నాయి.

**- అధిక ధరలతో,అన్న దాతలు ఆందోళన**

పచ్చిరొట్ట ఎరువుల విత్తనాల ధరలు సాధారణంగా ప్రభుత్వ సబ్సిడీతో అందించబడతాయి.కొన్నిసార్లు, అవి రైతులకు సబ్సిడీతో అందించబడతాయి,కొన్నిసార్లు పూర్తి ధరకు అమ్మకానికి వస్తాయి.కానీ ప్రభుత్వం ఇటీవల పచ్చి రొట్ట ఎరువుల ధరలు అమాంతం డబుల్ పెంచడం తో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గతంలో జీలుగ విత్తనాల బస్తాకు (30 కిలోలు) అసలు ధర 1,898, కానీ 65% సబ్సిడీతో రైతుకు 1,116 కి వస్తుంది.కానీ ప్రస్తుతం రూ 2138,జనుము విత్తనాల బస్తా (40 కిలోలు) సబ్సిడీతో 1,448 కి కాగా,ప్రస్తుతం రూ.2500 కలదు.పిల్లిపెసర:30 కిలోల బస్తా అసలు ధర రూ.2,710,సబ్సిడీతో రైతుకు ధర రూ.1,116,ప్రస్తుతం గతం కంటే డబుల్ ధర ఉండడం తో రైతులు ఆందోళన చెందుతున్నారు.భూమికి సారాన్ని అందించే అతి ముఖ్యమైన పంటలు పచ్చి రొట్ట ఎరువులు.అధిక ధరలు ఉండడం తో అన్నదాతలు అయోమయం చెందుతున్నారు.

**- వచ్చింది గోరంత..అవసరమయ్యేది బారెడంత**

రైతులకు పచ్చి రొట్ట ఎరువులు ఈ కాలంలో అధిక మొత్తంలో అవసరం కాగా,జిల్లా వ్యాప్తంగా వచ్చింది గోరంతయితే రైతులకు కావాల్సింది బారెడంత అన్న చందంగా మారింది.జిల్లా వ్యాప్తంగా 20 మండలాలు ఉండగా,ఇప్పటికీ పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగు 11252 క్వింటలూ,జనుము 694 క్వింటాల్ మాత్రమే సరఫరా చేసినట్లు జిల్లా అధికారులు పేర్కొన్నారు

**- పప్పు విత్తనాలు గగనం..పక్క జిల్లాకు పయనం**

గతంలో పప్పు దినుసులైన పెసరు విత్తనాలు అధిక సంఖ్యలో రైతులకు సబ్సిడీపై విత్తనాలను అందుబాటులో ఉంచేవారు. కానీ ప్రస్తుతం అట్టి దినుసులను మార్కెట్లో కనబడకుండా చేయడంపై పలు విమర్శలు తలెత్తుతున్నాయి.జాతీయ విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా సరఫర అయ్యే విత్తనాలు ఇతర జిల్లాలకు తరలిస్తున్నట్లు జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.కేవలం తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ అందిస్తున్న విత్తనాలు మాత్రమే ఆరకొరగా రైతులకు అందుబాటులో ఉంటున్నాయని, దీంతో రైతులకు సరిపడా పచ్చిరొట్ట ఎరువులు అందుబాటులో ఉండడం లేదని పలువురు వ్యవసాయ వేత్తలు అభిప్రాయం వ్యక్త చేస్తున్నారు.

**- భూసారాన్ని పెంచి.. పుడమిని రక్షిద్దాం**

ఇప్పటికైనా ప్రభుత్వం పునర్ ఆలోచించి పచ్చిరొట్ట ఎరువుల ధరలు తగ్గిస్తే పుడమి తల్లి క్షోభను రక్షించిన వారం అవుతామని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.అలాగే రసాయన ఎరువుల వల్ల వచ్చే ప్రమాదాలను నివారించవచ్చని, భూసారాన్ని పెంచే విధంగా చర్యలు చేపట్టవచ్చని కోరుతున్నారు.

# అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ గృహాలు

**- వి. ప్రణవ్**

సూర్య, వీణవంక



అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ గృహాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. గురువారం వీణవంక మండలంలోని మామిడాలపల్లి గ్రామంలో ప్రభుత్వ అర్హులైన లబ్ధిదారులకు గృహాలు మంజూరి కాగా హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం పలువురు లబ్దిదారుల గృహాలు భూమి పూజ చేశారు. అనంతరం మంజూరు పత్రాలు అందజేశారు. ఎవరు అధైర్యపడరాదని, ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, అర్హులైన ప్రతి పేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ గృహాలు మంజూరి చేస్తుందని, ఇతర పార్టీల అపోహాలు నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, సాహెబ్ హుస్సేన్, మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, ఇల్లంతకుంట ధర్మకర్త మధుకర్ రెడ్డి, జగన్ రెడ్డి, పంజాల సతీష్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, తిరుమల్, ఇందిరమ్మ కమిటి సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మనపల్లిలో రెండు లారీలు ఢీ

**- డ్రైవర్ మృతి**

సూర్య, హుజురాబాద్ రూరల్



హుజురాబాద్ మండలం తుమ్మన పల్లి గ్రామ శివారులోని కెనాల్ వద్ద గురువారం తెల్లవారుజామున ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఢీకొట్టాయి. ఈ సంఘట నలో ఒక లారీ డ్రైవర్ మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.... తుమ్మనపల్లి గ్రామ శివారులో బ్రిడ్జ్ వద్ద వరంగల్ – కరీంనగర్ జాతీయ రహదారి పై ఎదురెదురుగా లారీలు ఢీకొన్నాయి. ఈ సంఘటనలో లారీ క్యాబిన్ ధ్వంసం అయ్యాయి. ఓ లారీ క్యాబిన్ లో డ్రైవర్ ఇరుక్కొని పోయాడు. ప్రమాద వార్త తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి వచ్చి సంఘటన జరిగిన తీరును పరిశీలించారు. లారీ క్యాబిన్ లో ఇరుక్కొని ఉన్న డ్రైవర్ ను బయటకు తీయడానికి గంటసేపు పైగా శ్రమపడ్డారు. కాగా క్యాబిన్ లో ఇరుక్కుని ఉన్న డ్రైవర్ నరకయాతన అనుభవించాడు. అతడిని బయటికి తీసిన తరువాత అతడిని 108 లో హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. వైద్యులు అతన్ని పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. కాగా మృతుడు ప్రకాశం జిల్లా టంగుటూరు గ్రామానికి చెందిన దాచేపల్లి కృష్ణ కిషోర్. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# చొప్పదండిలో “స్వచ్ఛతా ర్యాలీ - అమృత్ మిత్ర ట్రీ-ఫర్ ఉమెన్

సూర్య, చొప్పదండి



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమములో భాగంగా గురువారం మున్సిపల్ కమిషనర్ కె. నాగరాజు ఆధ్వర్యములో మహిళా సంఘాల సభ్యులు, పట్టణ ప్రజలు, మున్సిపల్ సిబ్బందితో మహాత్మగాంధి విగ్రహం నుండి కుడిచెరువు కట్ట వరకు “స్వచ్చతా ర్యాలీ” కార్యక్రమం నిర్వహించారు.తద్వారా పట్టణ ప్రజలకు స్వచ్ఛత,తడి–పొడి చెత్త సేకరణ పారిశుద్ధ్యం పై అవగాహన కల్పించారు. అలాగే అమృత్ మిత్ర ట్రీ–ఫర్ ఉమెన్ ప్రోగ్రామ్,ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కుడిచెరువు కట్టపైన మహిళా సంఘ సభ్యురాలతో మొక్కలు నాటించారు.అనంతరం మున్సిపల్ కమిషనర్, చొప్పదండి సిఐ ప్రదీప్కుమార్ మాట్లాడుతూ ప్రతిఒక్కరు తమ వంతు భాధ్యతగా మొక్కలు పెంచి పర్యావరణ సమతుల్యత, సంరక్షణ చేయాలని తెలిపారు. కుడిచెరువు కట్ట వద్ద చెరువులోని పిచ్చి మొక్కలను తొలగించి పారిశుద్ధ్య పనులు చేపట్టారు. కార్యక్రమం లో మున్సిపల్ మేనేజర్ డి. ప్రశాంత్కుమార్, ఎ.ఇ. ఎస్.రాజేశం, ఇంచార్జీ సానిటరీ ఇన్స్పెక్టర్ ఎ.అంజయ్య, సాయిక్రిష్ణ, రెవెన్యూ సిబ్బంది సుధాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఎస్.శివాణి, జూనియర్ సహాయకులు కె. శ్రీదర్రెడ్డి, టి. లలిత, బిల్కలెక్టర్ ఎ.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆత్మీయ నేస్తం బాలభవన్..

**- కలెక్టర్ పమేలా సత్పతి**

సూర్య కరీంనగర్ ప్రతినిధి




చిన్నారులకు ఆసక్తి ఉన్న రంగాల్లో శిక్షణ నిస్తూ.. వారికి బాల భవన్ ఆత్మీయ నేస్తంగా మారిందని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆడిటోరియంలో విద్యాశాఖ, బాల భవన్ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. 45 రోజుల శిక్షణ శిబిరంలో సంగీతం, జానపద నృత్యం, శాస్త్రీయ నృత్యం, మృదంగం, కర్ర సాము, అబాకస్, డ్రాయింగ్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, చెస్, యోగా అంశాల్లో నిపుణులు సుమారు 938 మంది చిన్నారులకు శిక్షణ ఇచ్చారు. ముగింపు వేడుకల్లో చిన్నారుల ప్రదర్శనలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి కలెక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బాల భవన్ శిక్షకులు ఓపికగా చిన్నారులకు శిక్షణ నిస్తూ వారిలోని ప్రతిభను వెలికితీస్తున్నారని పేర్కొన్నారు. దీంతో విద్యార్థులకు కళలపై ఆసక్తి కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా విద్యా నియంత్రణ అధికారి అశోక్ రెడ్డి, బాల భవన్ సూపరిండెంటెంట్ మంజులా దేవి, ఇన్స్ట్రక్టర్ శ్రీధర్, చిన్నారుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# మూడు నెలలలోగా ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయాలి

(మొదటి పేజి తరువాయి)

వివరించారు. మంజూరు పత్రాలు పొందిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. సిమెంట్, స్టీల్ ధరలు తగ్గించేలా ఏర్పాట్లు చేస్తుందని వివరించారు. నిర్మాణానికి డబ్బులు లేని మహిళా సంఘాల సభ్యులకు గ్రామాల్లో మహిళా సంఘాల ద్వారా పట్టణాల్లో మెప్మా ద్వారా రూ. లక్ష రుణం అందిస్తామని, అందిస్తామని తెలిపారు. త్వరితగతిన ఇండ్లు మొదలు పెట్టాలని సూచించారు. బేస్మెంట్, ఇతర దశలు పూర్తి కాగానే గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి, మున్సిపా లిటీల్లో వార్డ్ ఆఫీసర్ల తో ఫోటో తీయించి, అప్లోడ్ చేయించాలని పేర్కొ న్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం నుంచి డబ్బులు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు. దీనికి ఎవరి పైరవీ అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. తమకు ఇండ్లు మంజూరు చేయించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు ఆయా గ్రామాల లబ్ధిదారులు కృత్ణతలు తెలిపారు. కార్యక్రమంలో పీడీ హౌసింగ్ శంకర్, వివిధ మండలాల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మన నుంచే మార్పు ప్రారంభం కావాలి

(మొదటి పేజి తరువాయి)

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం అటవీ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో డీసీపీ కరుణాకర్, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి ఏక్ పెడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తన తల్లి పేరిట మొక్కలు నాటాలని తద్వారా ఉష్ణోగ్రతను తగ్గించుకొని పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని అన్నారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కార్యాలయ ఆవరణలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, మనం వినియోగించిన ప్లాస్టిక్ చెత్త సెగ్రిగేట్ చేయాలని కలెక్టర్ సూచించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ స్టాఫ్ పూర్తి స్థాయిలో ఇంటి వద్ద కూడా ప్లాస్టిక్ వాడకం నివారించాలని, చెత్తను సెగ్రిగేట్ చేయాలని, ప్రజలలో మనం ఆశిస్తున్న మార్పు మనం ప్రారంభం కావాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ప్లాస్టిక్ ఏరి వేత కార్యక్రమంలో అటవీ శాఖ అధికారి శివయ్య, అటవీ శాఖ సిబ్బంది,జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది తో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# కొండగట్టు వద్ద రోడ్డు ప్రమాదం

(మొదటి పేజి తరువాయి)

కరీంనగర్ జిల్లా హుజరాబాద్ కు వెళ్తున్న పెళ్లి బృందం కారులో వెళుతున్న క్రమంలో కొండగట్టు వద్ద పెళ్లి కారును డీసీఎం వాహనం ఢీకొనడంతో దీంతో కారులో ఉన్న వరుడు తో సహా ఆరుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి మూడేళ్ల బాలుడు రుద్ర మృతి చెందింది దీంతో వారిని స్థానికులు జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ ఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్టు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు మరి కొద్ది గంటల్లో జరగవలసిన పెళ్లి ఆగిపోయింది వారి ఇంట్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల



## మోడీ ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించాలి

**- బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డి బోయిన గోపి**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

పదకొండు ఏళ్ల నరేంద్ర మోడీ ప్రభుత్వంలో సాధించిన విజయాలను గ్రామ గ్రామాన ప్రజలకు వివరించాలని బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డి బోయిన గోపి పిలుపునిచ్చారు. సంకల్పంతో సాకారం పేరుతో 11 ఏళ్ల మోడీ ప్రభుత్వ విజయాలపై బిజెపి నిర్వహిస్తున్న కార్యశాలలకు చేపట్టవలసిన కార్యక్రమాలపై జిల్లా పదాధికారుల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెడ్డి బోయిన గోపి అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా అంజన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రెడ్డి బోయిన గోపి మాట్లాడుతూ జూన్ 6న జిల్లాలోని అన్ని మండలాలలో ఒకే స్థాయిలో కార్యశాలలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. జూన్ 9న మోడీ ప్రభుత్వ



విజయాలపై మండల స్థాయిలో ప్రెస్ మీట్ లు, 10, 11 తేదీలలో నియోజకవర్గస్థాయిలో ప్రెస్ మీట్ లు నిర్వహించాలని కోరారు. మరుసటి రోజు మేధావులు, ప్రొఫెషనల్స్ తో సదస్సులు నిర్వహించడంతోపాటు ప్రతి మండలంలో వికసిత్ భారత్ సంకల్ప సభలు నిర్వహించాలని సూచించారు. గ్రామ, నగర, పంచాయతీ పరిధిల లో రచ్చబండలు, జిల్లా కేంద్రాలు, నియోజక వర్గస్థాయిలో ప్రధాని మోదీ 11 ఏళ్ల పాలనలో చేసిన అభివృద్ధి పనులపై ఎగ్జిబిషన్లు నిర్వహించాలన్నారు. ఆయుష్మాన్ భారత్ యోజనలో వయో వృద్దుల వివరాలు నమోదు చేయించాలని, జిల్లా, నియోజకవర్గ స్థాయిలలో డిజిటల్ కాంపిటేషన్స్ నిర్వహించాలని పార్టీ కేడర్ కు దిశానిర్దేశం చేశారు. జిల్లాలో పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ కార్యక్రమాలన్నింటిని మై గవర్నమెంట్ ఆప్ లో అప్లోడ్ చేయాలని వెల్లడించారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్ర మహేష్ మరియు అల్లాడి రమేష్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ మ్యాన రాంప్రసాద్ ఓబీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి దేవేందర్ యాదవ్ ఈ కార్యక్రమానికి కన్వీనర్ గరిపెల్లి ప్రభాకర్ మరియు కో కన్వీనర్ నంద్యాడపు వెంకటేష్ జిల్లా పదాధికారులు, వివిధ మండలాల అధ్యక్షులు మరియు కన్వీనర్లు కో కన్వీనర్లు పాల్గొన్నారు.

## అందుబాటులో లేని రేబిస్ టీకా

**- ఆస్పత్రుకి వెళ్లిన బాధితురలుకి నిరాశ**

**- పట్టణాలకు వెళ్తున్న వైనం**

**సూర్య,ముస్తాబాద్**



ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ పిహెచ్సి పరిధిలోని ఆస్పత్రుల్లో రేబిస్ ఇంజక్షన్ అందుబాటులో లేకపోవడంతో బాధితులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర సమయాల్లో బాధితులు సిరిసిల్ల లాంటి పట్టణాలకు వెళ్లాల్సి వచ్చిన సంఘటన మండలంలో గురువారం చోటుచేసుకుంది. ముస్తాబాద్ మండలం డబుల్ బెడ్ రూమ్ కాలనీకి చెందిన ముక్క ఎల్లవ్వ ఆసుపత్రికి వెళ్లే మార్గంలో కుక్క కాటుకు గురైంది. దింతో బాధితురాల్ని టీకా కోసం పిహెచ్సి ఆస్పత్రికి తీసుకెళ్లగా వారికి వైద్యులు టీకా లేదని చెప్పడంతో ఉసూరు మంటూ దూరభారమైనా సిరిసిల్ల లాంటి పట్టణాలకు వెళ్లక తప్పడం లేదు. వృద్ధులు, వికలాంగులు ఇటువంటి సందర్భాల్లో సమస్యలు ఎదుర్కొంటున్నారు. గతంలో పీహెచ్సీ ఆస్పత్రుల్లో యాంటీ రేబిస్ ఇంజక్షన్లు అందుబాటులో ఉండేవి. ప్రస్తుతం ఆ పరిస్థితి లేకపోవడంపై పలువురు విమర్శలు కురిపిస్తున్నారు. ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి ఆస్పత్రుల్లో రేబిస్ వ్యాక్సిన్ అందుబాటులో ఉండేలా చూడాలని ఈ ప్రాంతవాసులు కోరుతున్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**- మొక్కలు నాటిన మాజీ సర్పంచ్**

**సూర్య బోయినపల్లి**



పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన వ్యవస్థాపకులు జోగినిపల్లి సంతోష్ కుమార్ పిలుపు మేరకు వారి ఇంటి ఆవరణలో మొక్కలు నాటిన తడగొండ గ్రామ మాజీ సర్పంచ్ చింధం రమేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నటితేనే పుడమి తల్లి బాగుంటుం దని భవితరాల భవిష్యత్తు కోసం మంచి కార్యక్రమం ప్రారంభించిన గ్రీన్ డే చాలెంజ్ వ్యవస్థాపకులు జోగినిపల్లి కుమార్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న హరిత సేన సభ్యులు కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఒకేసారి 3 నెలల రేషన్ బియ్యం పంపిణీపై హర్షం

**- నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం**

**- బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్**

**సూర్య గంభీరావుపేట**



ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కోడే రమేష్ స్థానిక నాయకులతో కలిసి మండల కేంద్రంలోని రేషన్ షాపు వద్ద రేషన్ లబ్ధిదారులతో కలిసి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కోడే రమేష్ మాట్లాడుతూ, వన్ నేషన్ వన్ రేషన్ అనే కార్యక్రమం ద్వారా పేద ప్రజలు దేశంలో ఎక్కడైనా రేషన్ తీసుకునే వీలు కల్పించిన ఘనత నరేంద్ర మోడీ దే నని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంట అశోక్ గుర్రం నాగరాజు బోయన్న గారి శ్రీనివాస్ కొక్కు దేవేందర్ యాదవ్ శ్రీనివాస చారి మంద శ్రీనివాస్ బిద్ది నర్సింలు జమున చంద్రం యాదవ్ పుల్యానాయక్ రంగు దేవరాజు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**- రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**- ఆర్ డి ఓ వెంకటేశ్వర్లు**

**సూర్య గంభీరావుపేట**




భూభారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని భూ సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ సదస్సులు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం గోరంటాల గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. గోరంటల 23 లింగన్నపేట60 రైతుల దగ్గర నుండిమొత్తం 83 దరఖాస్తులను స్వీకరించామని, భూ సమస్యల కొరకు ఏర్పాటుచేసిన భూభారతి చట్టాన్ని రైతుల వినియోగించుకోవాలని తహసిల్దార్ మారుతి రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

**- జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి. వై. శ్రీనివాస్.**

**సూర్య,ఇల్లంతకుంట.**



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువు కుంటేనే నాణ్యమైన విద్య తో విద్యార్థు లకు ఉజ్వల భవిష్యత్తు వుంటుం దని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై. శ్రీనివాస్ అన్నారు. గురువారం ఇల్లంతకుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో అనంతారం గ్రామంలో నూతన అడ్మిషన్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై. శ్రీనివాస్ హాజరై మాట్లాడు తూ విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ కళాశాలల్లో గల నాణ్యమైన ఉచిత విద్యాసౌకర్యాల గురించి వివరించా రు. కళాశాల ప్రిన్సిపాల్ కె. దేవరాజం నేతృత్వంలో అధ్యాపక బృందం పాల్గొని, గ్రామంలో ఇంటింటికి సందర్శించి ఇంటర్మీడియట్ లో ప్రవేశాల కోసం నేరుగా విద్యార్థులను నమోదు చేశారు. ప్రభుత్వ కళాశాలలో చేరేలా ప్రోత్సాహం అందించాలని గ్రామస్తులను కోరారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠినంగా చర్యలు

**- వ్యవసాయధికారి సలావుద్దీన్**

**సూర్య గంభీరావుపేట**



నకిలీ విత్తనాలు, ఎరువులు మందు లు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవ సాయ అధికారి సలావు ద్దీన్ హెచ్చరిం చారు. గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలోని మూడు ఫర్టిలైజర్ షాపులను సిరిసిల్ల వ్యవసాయ అధికారి సందీప్, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ప్రేమానందంతో కలిసి తనిఖీ చేశారు. విత్తనాలు పురుగు మందుల ప్యాకింగ్ లేబుళ్లు అమ్మకాల రిజిస్టర్లను పరిశీలించారు. నకిలీ విత్తనాల వల్ల రైతుల తీవ్రంగా నష్టపోతున్నారని, రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలని అన్నారు.

## రైతుల భూ సమస్యల పరిష్కారానికే భూభారతి చట్టం

**- తహసీల్దార్ ఫారుఖ్**

**సూర్య, ఇల్లంతకుంట**




భూభారతి 2025 చట్టం అమలులో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామ రెవిన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారం కోసమేనని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఫారుఖ్ అన్నారు. గురువారం మండలంలోని జంగంరెడ్డిపల్లే,గాలిపల్లి గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు కొనసాగాయి. ఈ సందర్బంగా భూ యజమానుల భూమి రైతుల తమ రికార్డు లో తప్పు లు వుంటే అర్హత కలిగి వుంటే సరిచేసే అవకాశం వుంటుందని రైతులు సద్వినియోగం చేసుకువాలని సూచించారు. జంగం రెడ్డి పల్లే, గాలిపల్లి గ్రామాల్లో రైతులు సమస్యలపై అర్జీలు చేసుకోగా అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ,ఆర్ఐలు సురేష్, శశి, రెవిన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు

**- ఆలయాలో ప్రత్యేక పూజలు చేసి శుభాకాంక్షలు తెలిపారు**

**సూర్య బోయినపల్లి..**



చొప్పదండి నియోజకవర్గ శాసన సభ్యులు మేడిపల్లి సత్యం 44వ జన్మదినన్ని పురస్కరించుకొని బోయినిపల్లి మండలకేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను బర్త్డే కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం తడగొండ సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే సత్యం పేరుమీద ప్రత్యేక పూజ నిర్వహించి,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తడగొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ నాయకులు 23 గ్రామాలకు సంబంధించిన గ్రామ శాఖ నాయకులు , శ్రేయోభిలాషులు కార్యకర్తలు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
జగిత్యాల
శుక్రవారం 6 జూన్ 2025


# జగిత్యాల అభివృద్ధికి 70 కోట్ల నిధులు మంజూరు

**- ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల అభివృద్ధికి 70 కోట్ల నిధులు మంజూరు అయినట్టు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. గురువారం తెలంగాణ రైజింగ్ 2047,100 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జగిత్యాల పట్టణ 9 వ వార్డు లింగం చెరువు వద్ద వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అంతకు ముందు ఇటీవల మరణించిన 9వ వార్డు అర్ పి నూరి కి సంతాపంగా మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూకపల్లి డబల్ బెడ్ రూమ్ కాలనీ నీ జగిత్యాల పట్టణంలో కలపడం జరిగింది అన్నారు. జగిత్యాల చుట్టు గ్రామాల పరిసర ప్రాంతాలు కలపడం వల్ల అభివృద్ధి వేగంగా పెరిగింది అన్నారు.100 రోజుల ప్రణాళిక తో




పట్టణం పారిశుద్ధ్యం పచ్చదనం. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం లో పట్టణం లో18వేల ఇండ్లకు ఉచిత కరెంట్. 20 వేల కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం అన్నారు. అభివృద్ధి సంక్షేమం రెండు సమానంగా రాష్ట్రం లో డబల్ బెడ్ రూం కలని లో దాదాపు సగం ఇండ్లకు సీసీ రోడ్లు పూర్తి అయ్యాయి అని తెలిపారు.రాష్ట్రం ఎక్కడాలేని విధంగా డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం. పట్టణంలో 25 కోట్ల తో పనులు జరుగుతున్నాయి, జగిత్యాల పట్టణం లో కలిపిన ప్రాంతాలకు 20 కోట్లు,స్పెషల్ గ్రాంట్ 50 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి.రాయికల్ పట్టణానికి 15 కోట్ల మంజూరు అయ్యాయి. జగిత్యాల ప్రజల పక్షాన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుకు కృషి చేస్తున్న అన్నారు. జగిత్యాల పట్టణం లో తాగు నీటి కోసం 36 కోట్ల తో జరుగుతున్నాయి అన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన,మాజీ కౌన్సిలర్ లు శ్రీలత రామ్మోహన్ రావు, కోలగాని సత్యం, క్యాదసు నవీన్,సిరికొండ రాజయ్య,వొంటిపులి రాము,ములసపు మహేష్, చిట్ల మనోహర్,రవి శంకర్, ,ఏఈలు అనిల్, శరన్ , టిపివో శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

**- ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం - స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కి పట్టం కాట్టాలి: జువ్వాడి నర్సింగరావు**

**సూర్య మల్లాపూర్**

రాజకీయాలకు అతీతంగా అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. మండల కేంద్రంతో పాటు సిరిపూర్, నడికుడ, ముత్యంపేట్, రాఘవపేట్ గ్రామల 109మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను గురువారం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు అని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి మాట నిలుపుకున్నామని అన్నారు. ఇళ్లు




మంజూరు అయిన లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా పనులు ప్రారంభించాలని సూచించారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పేదలకు కనీసం రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మాట ఇచ్చినట్లుగా అన్నీ హామీలను నెరవేర్చే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. కోరుట్ల నియోజకవర్గ ప్రజల అభివృద్ధి ధ్యేయంగా అర్హులైన ప్రతీ ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకం అందజేస్తానని అన్నారు. రానున్న స్థానిక ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కి పట్టం కట్టాలని గ్రామాల అభివృద్ధికి పాటుపడదామని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ అంతడపుల పుష్పలత నర్సయ్య, నాయకులు మరిపెల్లి మల్లయ్య, నల్ల బాపు రెడ్డి, కోటగిరి ఆనంద్ గౌడ్, తోట సంతోష్,సిరిపురం రవీంధర్, బండారి రమేష్ ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**సూర్య సారంగాపూర్**



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యొక్క పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ వైద్య సిబ్బందికి సూచించారు.గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మిక తనికి చేశారు. ఈ సందర్భంగా ఓపీ సేవలు, రికార్డ్స్, ల్యాబ్ రికార్డ్స్ , ఐపీ రికార్డ్స్,మెడికల్ ఫార్మసీ పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్య సేవల గురించి నేరుగా పేషంట్ల ను అడిగి తెలుసుకున్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముందస్తు వర్ష కాలం దృష్ట్యా డెంగ్యూ,వైరల్ ఫీవర్ లకు మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు కాలం చెల్లిన మందులు ఉండకుండా వైద్య సిబ్బంది చూసుకోవాలన్నారు. ఆయన వెంట జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ గౌడ్, మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి,మండల వైద్యాధికారి డాక్టర్ రాధ, సి హెచ్ వో కుద్దుస్ నర్సింగ్ ఆఫీసర్ దామోదర్,ల్యాబ్ టెక్నీషియన్ జలజ,వైద్య సిబ్బంది ఉన్నారు.

## గోహత్యను అరికట్టాలని కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన విహెచ్పి నాయకులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



గోహత్యను అరికట్టాలని కోరుతూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గురువారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా సరిహద్దుల్లో ప్రత్యేక పోలీసు చేక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి గోవులను రవాణా చేస్తున్న వారి పై కటిన చర్యలు తీసుకోవాలని అన్నారు. చట్టవిరుద్ధంగా కొనసాగుతున్న గోవధశాలలను తక్షణం మూసి వేయాలని. కోరుతూ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఎవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్, బిజెపి రాష్ట్ర నాయకులు ముదిగంటి రవీందర్ రెడ్డి, జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్ జిల్లా గోరక్ష ప్రముఖ నరేష్ భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసిఎస్ రాజు, విహెచ్పి నగర అధ్యక్షులు జిట్ట వేణి అరుణ్ కుమార్ జగిత్యాల జిల్లా కోశాధికారి మామిడాల రాముల ,లింగంపేట్ శ్రీనివాస్ భజరంగ్ దల్ కన్వీనర్ పాదం మహేందర్ భారత్ రక్ష సమితి సభ్యులు విశ్వహిందూ పరిషత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సాగునిటీ యాజమాన్యం -పంట మార్పిడి వల్ల లాభాలు

**కొడిమ్యాల సూర్య**



ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, జగిత్యాల శాస్త్రవేత్తలు, మరియు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ తో అనుసంధానమై రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం గురువారం చెప్యాల గ్రామములో నిర్వహించడం జరింగింది. డా. శ్రీలత , ఎ డి ర్,శాస్త్రవేత్త, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, జగిత్యాల ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు సాగు నీటి యాజమాన్యం, పంట మార్పిడి వంటి అంశాల మీద అవగాహన కల్పించారు. పంట మార్పిడి చేయడం వలన చేకూరే లాభాలను రైతులకు వివరించారు. యూరియా,ఇతర ఎరువుల వాడకం, తెగుళ్ళు మరియు పురుగు మందుల వాడకం, రశీదు తీసు కోవడం, విత్తన శుద్ధి చేసుకోవడం మొదలగు అంశాల మీద అవగాహన కల్పించారు. సూచించిన మేరకు మాత్రమే యూరియా వాడాలని లేని యెడల పురుగులు, తెగుళ్ళ ఉధృతి పెరగడమే కాకుండా పర్యావరణ కాలుష్యంతో పాటుగా పెట్టుబడులు పెరిగిపోతాయని సూచించారు.మండల వ్యవసాయ అధికారి P. జ్యోతి మాట్లాడుతూ కాంప్లెక్స్ ఎరువులను పై పాటుగా గా వాడకూడదని,వరి మొక్కజొన్న పంటలనే కాకుండా పామా యిల్ పంటను వేసుకోవడం వల్ల అధిక ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. లోహియా ఎడిబుల్ ఆయిల్ కంపెనీ ప్రతినిధి ఎం. అనిల్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట సాగు వల్ల కలిగే లాభాల గురించి వివరించారు.చివరగా గ్రామం లో ఉసిరి చెట్లు నాటి కార్యక్రమం ముగించగ. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ శ్రీలత, రీసెర్చ్ అసోసియేట్ వేణు మరియు రైతులు హాజరు కావడం జరిగింది.

## ఘనంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు


**సూర్య మల్యాల**



చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు సందర్భంగా మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో, గురువారం నాయకులు మల్యాల అంగడి బజార్ నుంచి బ్లాక్ చౌరస్తా సోనియమ్మ గుడి వరకు , పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. అలాగే తక్కలపల్లి తాటిపల్లి మ్యాడపల్లి రామన్న పేట ముత్యంపేట గ్రామాల్లోని నాయకులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ మల్లేశ్వరి గౌడ్ దారం ఆదిరెడ్డి , వెల్మ లక్ష్మారెడ్డి , యువజన కాంగ్రెస్ మ0డల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, మల్యాల తక్కలపల్లి సింగిల్ విండో చైర్మన్లు ముత్యాల రాంలింగారెడ్డి తోట్ల చంద్రశేఖర్ , మ్యాక లక్ష్మణ్ ,అగంతపు వంశీ రవళి, కంచర్ల లక్ష్మణ చారి డైరెక్టర్లు, కనకట్ల జలంధర్, ముప్పరపు సాగర్ , కొలకాని మారుతి నేరెళ్ళ సతీష్ రెడ్డి, తిరుపతి రెడ్డి, దిండు ప్రవీణ్, తాళ్ల హరినాథ్ దూడం రామాంజ నేయులు గడిగోప్పుల రమేష్ ముత్యాల నరసింహారెడ్డి కటికం వినయ్ వీరబత్తిని ప్రసాద్ కొండబత్తిని అనిల్, దూస వెంకన్న, బట్టు విజయ్, బివి రమణ, బండి రవి, సాయి, చైతన్య , వంశీ ,రమేష్, కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ స్వగ్రామం జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మంత్రులు రాజేశం గౌడ్,సుద్దాల దేవయ్య ,మాజీ జడ్పీటీసీ జితేందర్ రావు,గ్రామ నాయకులు, గ్రామస్తులు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

పెద్దపల్లి

శుక్రవారం 6 జూన్ 2025



# పర్యావరణాన్ని సజీవంగా ఉంచుదాం

**-అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ**

**సూర్య-గోదావరిఖని:** ప్రకృతిని, సహజ వనరులను రక్షించడం, కాలుష్యాన్ని నివారించడం, జీవవైవిధ్యం, పర్యావరణ సమతుల్యతను కాపాడటమే పర్యావరణ పరిరక్షణ అని, భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని సజీవంగా ఉంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ గుర్తు చేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కాలుష్య నియంత్రణ మండలి నేతృత్వంలో రామగుండం నగర పాలక సంస్థ , సింగరేణి కాలరీస్ కంపనీ లిమిటెడ్, ఎన్టీపీసీ, అల్ట్రా టెక్ సిమెంట్ కంపనీ, జిపిపిపిపిజి స్వచ్ఛంద సంస్థ లతో కలసి సంయుక్తంగా నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ఆమె ప్రారంభించారు. ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ అరుణశ్రీ మాట్లాడుతూ పర్యావరణానికి హాని చేసే ప్లాస్టిక్ ఎట్టి పరిస్థితుల్లో వాడకూడదని, చెట్లను పెంచాలని కోరారు. పర్యావరణంపై దుష్ప్రభావం పడకుండా



కాలుష్యాన్ని నివారించే చర్యలు చేపట్టాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ నేటి సమాజంలో అంతర్భాగం, కానీ చాలా మందికి మన పర్యావరణాన్ని పరిరక్షించడానికి ఏమి చేయవచ్చనే దానిపై ప్రాథమిక అవగాహన లేకపోవడం బాధాకరమని అన్నారు. పర్యావరణ విధ్వంసం, సహజ వనరుల క్షీణత అనేవి నిత్యం కనిపించే ముఖ్యమైన సమస్యలని వాటిని అధిగమించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. అనంతరం అనంతరం పట్టణ ప్రధాన చౌరస్తా నుండి కోదండ రామాలయం వరకు భారీ గా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా బట్ట తో చేసిన పర్యావరణ హిత సంచులను పంపిణీ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ బిక్షపతి, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, సింగరేణి అధికారి డెనిల్ కుమార్, ఆర్.ఎఫ్.సి.ఎల్ అధికారి వి.శుక్లా, ఎన్టీపీసీ అధికారి కె.వి.రావు, అల్ట్రాటెక్ సిమెంట్ జిఎం ఎస్.రెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు వీరేష్, కనక జ్యోతి, రామగుండం నగర పాలక సంస్థ అధికారులు కుమార స్వామి, శంకర్ రావు, మెప్మా టిఎంసి రజనీ, సిఓ లు, ఆర్పీ లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో రామగుండం పట్టణ ప్రకృతి వనం, నగర వాటిక ఆవరణలో మొక్కలు నాటారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

**-ఆర్జీ-3, ఏపిఎం జిఎం కొలిపాక**

**సూర్య, సెంటినరీ కాలనీ**

పర్యావరణాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యతని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని జిఎం కార్యాల యం నందు నిర్వహించిన అవగాహన కార్యక్ర మంలో భాగంగా ముందుగా పర్యావరణ విభాగాధిపతి పి.రాజారెడ్డి ఉద్యోగులందరితో పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఉద్యోగులందరిలో అవగాహన కల్పించడం కోసం సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నేనావత్ బలరాం నాయక్ సందేశంతో కూడిన కరపత్రాలను ఆవిష్కరించి ఉద్యోగులం దరికీ అందజేయడమే కాకుండా చదివి వినిపించారు. తదుపరి ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం లో భాగంగా అవగాహన కోసం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వారు పంపిణీ చేసిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం ఒక ప్రధాన సమస్యపై ప్రపంచ దేశాలన్నీ దృష్టి సారించడం జరుగుతుందని, ఈ సంవత్సరం




"ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలుకుదాం" అనే నినాదంతో ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహిస్తున్నామని అన్నారు. కేంద్ర పర్యావరణ,అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ వారు "ఒక దేశం ఒకే లక్ష్యంబీ ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయండి" అనే నినాదంతో దేశవ్యాప్తంగా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. పర్యావరణ సంరక్షణ లో వ్యక్తి గత చర్యలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు పర్యావ రణ పరిరక్షణ ఆవశ్యకత పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు చేపట్టిన మిషన్ లైఫ్ కార్యకలాపాలలో భాగంగా సామూహికంగా చెట్ల పెంపకం, ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్ వస్తువులు, ప్లాస్టిక్ వ్యర్థాలు పూర్తిగా తగ్గించడం, బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్ వస్తువులు మరియు ప్రత్యామ్నాయ పర్యావరణ అనుకూల ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించడం, ప్లాస్టిక్ సంచులకు బదులుగా కాటన్ లేదా జనపనార సంచులను వాడటం, ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులకు బదులుగా కాగితపు వస్తువులను వాడటం, ప్లాస్టిక్ బాటిళ్ల వాడకం తగ్గించడం లాంటి చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. మనం జరుపుకుంటున్నటువంటి ప్రపంచ పర్యావరణ దినోత్సవంతో సుస్థిరమైన పర్యావరణ విధానా లకు మద్దతు ఇవ్వడానికి మరియు పర్యావరణ సారథ్య సంస్కృతిని పెంపొంది ంచడానికి కట్టుబడి ఉండాలని, మనమంతా కలిసి పర్యా వరణ హితానికి కృషి చేస్తేనే రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన, సుస్థిరమైన భవిష్యత్తుని అందిం చగల్గుతామని అన్నారు. అనంతరం సెక్యూరిటీ కార్యాలయ ప్రాంగణంలో అధికారులు, ఉద్యో గులు మొక్కలు నాటారు. పర్యావరణ దినోత్స వాన్ని పురస్కరించుకొని ఏరియాలోని వివిధ గనులు, విభాగాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాతినిధ్య సంఘం నాయకులు కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి శ్రీకాంత్, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ఎస్వోటు జిఎంలు యం.రామ్మో హన్, బి.వి.సత్యనారాయణ, అటవీ విభాగాధిపతి కళ్యాణ్, విభాగాధిపతులు భానుప్రసాద్, సుదర్శనం, జనార్దన్ రెడ్డి, రాజేంద్ర కుమార్, ఐలయ్య, రాజేశ్వరి, షబ్బీరుద్దీన్, గుర్రం శ్రీహరి ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## శానిటేషన్ పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

బక్రీద్ పండుగ సందర్భంగా చందపల్లి రోడ్డులో గల ఈద్గా ప్రార్థన స్థలంలో శానిటేషన్ పనులను గురువారం మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంక టేష్ పరిశీలించారు. ఈనెల 7 తేదీ శనివారం రోజున బక్రీద్ పండుగ సందర్భంగా ఈద్గాకు వచ్చే ముస్లిం సోదరుల కోసం త్రాగునీరు, షామి యానా తదితర అన్ని రకాల సౌకర్యాలను మున్సి పల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. ముస్లిం సోదరులకు ముందస్తు బక్రీదు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని



సూచించారు. కమిషనర్ వెంట సాని టరీ ఇన్స్పెక్టర్ పులిపాక రాజు, సిబ్బంది ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని పెద్దపల్లి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. అన్న ప్రసన్నకుమారి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా డీఎంహెచ్వో ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ వెల్ నెస్ సెంటర్లలో సిబ్బంది మొక్కలు నాటారు. ఆసు పత్రి పరిసర ప్రాంతాల్లో ప్లాస్టిక్ కవర్లను తొలగించారు. ప్లాస్టిక్ వాడ టం వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణ కోసం తమ వంతుగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఆరోగ్య కేంద్రాల సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించి లక్ష్యాలను సాధించాలి

**-డైరెక్టర్(ఈఅండ్ఏం) డి.సత్యనారాయణరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించి లక్ష్యాలను సాదించాలని డైరెక్టర్(ఈఅండ్ఏం) డి.సత్యనారాయణ రావు అన్నారు. రామగుండం-3 ఏరియాలోని ఓసీపీ-2 ఉపరితల గనిలో డైరెక్టర్(ఇ&ఎం) డి.సత్యనారాయణ రావు గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా వారు ముందుగా వ్యూ పాయింట్ నుండి క్వారీలో నడుస్తున్న పనులను పరిశీలించారు. అనంతరం యంత్రాల వినియోగం తో పాటు, నిర్దేశించిన లక్ష్యాలను సాధించుటకు తీసుకుంటున్న భద్రతా చర్యలు, రూపొందించిన ప్రణాళికల వివరాలను రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు వివరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డి.సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఓ.బి (మట్టి వెలికితీత) రోజువారీ నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని, యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించి, బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకోవాలని, భద్రత తో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా సాధించడానికి ఉద్యోగులు కృషి చేయాలని, ఉపరితల గనిలో వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో వారితో పాటు ఏరియా ఇంజనీర్ వై.విజయశేఖరబాబు, ఎస్వోటు జిఎం యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ యం.వి.ఎన్. ఎ.చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, అధికారులు పులి మహేందర్, తేజ, షబ్బీరుద్దీన్, తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు. 100 రోజుల ప్రణాళిక ఒక్క మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదం లో భాగంగా సిఎండీఏ, కలెక్టర్ ఆదేశాల మేరకు అమృత మిత్ర, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని బంధం పల్లి చెరువు వద్ద, మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించేందుకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా మొక్కలు నాటాలని సూచించారు. పట్టణంలో ప్లాస్టిక్ వాడకం నిషేధించడం జరిగిందని తెలియజేశారు. అనంతరం మెప్మా ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం అవగాహన ర్యాలీని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సతీష్,అకౌంటెంట్ నాగవేణి, వార్డ్ ఆఫీసర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు,జవాన్లు,మెప్మా ఆర్పీలు, ఓబీలు, ఎస్ ఎస్ జి, మహిళలు,వన మహోత్సవం సిబ్బంది పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్యతోనే సమాజంలో గుర్తింపు

**- సిఐ టి. కరుణాకర్**

**సూర్య, హుజురాబాద్**

విలువలతో కూడిన విద్యతోనే సమాజంలో ప్రతి మనిషికి గుర్తింపు లభిస్తుందని, చదువు సమాజానికి, కుటుంబానికి ప్రయోజనం కలిగించే విధంగా ఉండాలని హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్ అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని సిటి సెంటర్ ఫంక్షన్ హాల్ లో హుజురాబాద్ ముస్లిం వెల్ఫేర్ కిద్మత్ సొసైటీ ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలో పదవ తరగతి, ఇంటర్ పరీక్షల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థిని, విద్యార్థులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చదువులో మంచి ప్రతిభ కనబరి చిన పిల్లలను ప్రోత్సహించడానికి ముందుకు వచ్చిన సొసైటి ఆలోచనలను అభినందించాలని అన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం ఆలోచిస్తారని, కానీ వారు ఏం చేస్తున్నారో... ఈ మార్గాన ప్రయాణిస్తున్నారో చూసుకోవలసిన బాధ్యత ఉందన్నారు. పిల్లలను కొంత వరకే గారాబం చేయాలని, ఎక్కువ గారాభం చేయడం వల్ల తమ కుటుంబానికే కాకుండా సమాజానికి కూడా చెడు చేసేవారుగా మారిపోతారని అన్నారు. పిల్లలు సెల్ ఫోన్ లకు దూరంగా సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలని, సోషల్ మీడియా వల్ల పిల్లల దృష్టి చదువు పై నుండి ఇతర మార్గాలపై దృష్టి మరలుతుందని, దానివల్ల వారి భవిష్యత్తు పాడవుతుందని అన్నారు. మంచిని ప్రోత్సహించ



డానికి ముందుకు వచ్చిన సొసైటీని ఇతరులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు చదువుకునే సమయంలో అండగా ఉండడం వారి భవిష్యత్తుకు అది బంగారు బాటలు వేస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో ఒక చెట్టు నాటాలని, పర్యావరణానికి అది మేలు చేస్తుందని అన్నారు. స్వచ్ఛ హుజురాబాద్ గా హుజురాబాద్ పట్టణం తయారు కావాలంటే ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సహకరించాలని అన్నారు. ఎంఈఓ బి. శ్రీనివాస్ మాట్లాడుతూ ముస్లిం పిల్లల్లో ఉన్నత చదువులు చదవడానికి ముఖ్యంగా బాలికలను పై చదువులు చదివించడానికి ప్రోత్సహించాలని, దీనికి ముస్లిం పెద్దలు ముందుకు రావాలని అన్నారు. సొసైటి అధ్యక్షులు ఎండి. గఫార్ మాట్లాడుతూ ముస్లింలలో ఉన్న నిరుపేద విద్యార్థులను ప్రోత్సహించడానికి, వితంతువులను ఆదుకోవడానికి, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నిరుపేదలకు సైతం చేయూతనివ్వడానికి సొసైటీని స్థాపించి నడుపుతున్నట్లు తెలిపారు. సొసైటి మార్గదర్శకుడు రిటైర్డ్ ఎమ్మార్వో కరీం మాట్లాడుతూ ముస్లింలలోని చదువుకున్న యువకులు, మేధావులు కలిసి ఈ సొసైటీని స్థాపించామని, నిరుపేదలకు అండగా ఉండడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. వేసవిలో పిల్లలను సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచడానికి వారిలో విజ్ఞానాన్ని పెంచడానికి స్పోకెన్ ఇంగ్లీష్ కోచింగ్ ఇప్పించినట్లు తెలిపారు. పట్టణంలోని వివిధ పాఠశాలల్లో కళాశాలలో ఎంట్రన్స్ లో ప్రతిభ కనబరిచిన బాలబాలికలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు ఆయన అన్నారు. పట్టణంలోని పలు పాఠశాలల్లో పదవ తరగతి ఇంటర్ ఎంట్రన్స్ లలో అత్యధిక మార్కులు సాధించిన ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ యూనస్ అహ్మద్ అలీ, పలు పాఠశాలల కళాశాలల కరస్పాండెంట్లు, ముస్లిం మత పెద్దలు, కార్యదర్శి హఫీజ్, అబ్దుల్ ఫాహీం, ఉపాధ్యక్షులు మొహమ్మద్ హబీబ్, ముఖ్య సలహాదారులు మహమ్మద్ అజ్మతుల్లా ఖాన్, ఎండి. సలీం, అహ్మద్ ఖాన్, ఎండి. యూసఫ్ ఖాన్, సయ్యద్ మునీరొద్దీన్, కమిటి సభ్యులు యాసిన్ ఖాన్, ఎండి. అఫ్సర్, ఎండి. ఆరిఫ్, ఎండి. ఏజాస్, ఎండి. ముస్తాక్, ఎండి. ఇస్మాయిల్, సయ్యద్ సలీం, ఎండి. ఖదీర్, ఎండి. కరీం తదితరులు పాల్గొన్నారు.

# బొంతుపల్లి లో వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠలు

**- గ్రామ ప్రజల సుభిక్షం కోరకే గ్రామ దేవతలు -హాజరైన ప్రణవ్**

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం బొంతుపల్లి గ్రామంలో నూతనంగా గ్రామస్థుల విరాళాలతో నిర్మించుకున్న పోచమ్మ గుడిలో పోచమ్మ, భూలక్ష్మి, మహాలక్ష్మి, బొడ్రాయి విగ్రహాల ప్రతిష్ఠకు మంగళ హారతులతో మహిళలు హాజరు కాగా వేద పండితుల మంత్రోచ్ఛరణల, వాయిద్యాల నడుమ విగ్రహ ప్రతిష్ట గురువారం వైభవంగా జరిగింది.

**–గ్రామ ప్రజల సుభిక్షం కోరకే గ్రామ దేవతలు...**


**-వొడితల ప్రణవ్....**



గ్రామ ప్రజల సుభిక్షం కోరకే గ్రామ దేవతలు ప్రతిష్టించబడతాయని హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. బొంతుపల్లి గ్రామంలో జరిగిన గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టకు హాజరు కాగా నిర్వాహకులు, జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ చదువు నారాయణ రెడ్డిలు, కాంగ్రెస్ నేతలు శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలుకాగా, వేద పండితుల నడుమ పోచమ్మతో పాటు గ్రామ దేవతలను దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల రక్షణ కోసమే గ్రామ దేవతలు ప్రతిష్టించ బడ్డాయన్నారు. అంతేకాకుండా గ్రామ దేవతల ఆశీస్సులు గ్రామ ప్రజలకుంటాయని అన్నారు.

**- మాజీ ఉప సర్పంచ్ కు సన్మానం...**

వీణవంక మండలం బొంతుపల్లి గ్రామ ఉప సర్పంచ్ బావు సంపత్ పోచమ్మ గుడి నిర్మాణం పూర్తి బాధ్యతగా



నిర్వర్తించినందుకు గ్రామస్థుల పక్షాన కార్యక్రమ నిర్వాహకులు సంపత్ ను శాలువాతో సత్కరించి, మెమెంటో అందజేశారు. ఈ ఎక్కటి రఘుపల్ రెడ్డి, సాహెబ్ హుస్సేన్, కొమ్మిడి రాకేష్ రెడ్డి, జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్స్ శ్రీపతి రెడ్డి, సునీల్, రషీద్, ఇల్లందకుంట ఆలయ ధర్మకర్త మాధుకర్ రెడ్డి, పంజాల సతీష్ గౌడ్, చదువు జయపాల్ రెడ్డి, పత్తి సమ్మిరెడ్డి, శ్రీపాల్ రెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, మేకల ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**సూర్య కరీంనగర్**

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల మహిళా కళాశాల (అటానమస్) లో జీవశాస్త్ర విభాగం, Eco క్లబ్,NSS, NCCఆధ్వర్యంలో తనాన్ని ప్లాస్టిక్ రహితంగా వీలుగా కళాశాల విద్యార్థులు కళాశాలలోని ప్రతి వెతికి అందులోని ప్లాస్టిక్ చెత్తను సేకరించి తీసివేసి క్యాంపస్ ని శుభ్రం చేయడం జరిగింది. 1972 స్వీడోన్ లో తీసుకున్న నిర్ణయం ఆధారంగా జూన్ 5ని ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా జరుపుకుంటున్నాము. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్. డి. వరలక్ష్మి మొక్క మాట్లాడుతూ భూగోళంపై సమస్త ప్రాణికోటి మనుగడకు



ఆరోగ్యవంతమైన పర్యావరణం అవసరం అదేవిదంగా పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అన్నారు. తర్వాత కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం మనోజ్ కుమార్ మాట్లాడుతూ జీవవివైద్యం తీవ్ర ముప్పును ఎదుర్కొంటుందని పర్యావరణ సమస్యలు సవాళ్లు గురించి ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించడం ఈరోజు యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు .తర్వాత కళాశాల విద్యార్థులు అధ్యాపకులు కలిసి ప్రతిజ్ఞలు, నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలోస్ NSS కోఆర్డినేటర్ డాక్టర్ మురళి, NCC ఇంచార్జ్ డాక్టర్. స్రవంతి, డాక్టర్. బి. తిరుపతి, నారాయణ, డాక్టర్ ఆర్ దేవేందర్, రేఖా రాణి, అనిత, రత్నప్రభ, రవళి రమ్య మౌనికలు పాల్గొన్నారు.

## చొప్పదండిలో ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా రక్త దాన శిబిరం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదినం పురస్కరించుకుని మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 38 మంది రక్తదానం చేసి కరీంనగర్ ఆయుష్ రక్తనిధికి అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని,భగవంతుని ఆశీస్సులతో భవిష్యత్తులో మరింత ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. వారి సారథ్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పురం రాజేశం, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, మార్కెట్ వైస్ ఛైర్మన్ మునిగాల రాజేందర్, నాయకులు ముద్దం తిరుపతి, పెరుమాండ్ల గంగన్న, కొట్టె అశోక్, వల్లాల కృష్ణహరి, ముద్దసాని రంగన్న, మునిగాల సుధాకర్ గౌడ్, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, గుర్రం రమేష్ గౌడ్, మావురపు రాములు, కడారి శంకర్, జక్కుల అనిల్, చుప్ప శ్రీనివాస్, పత్తిపాక నరేశ్, సత్తు శ్రీనివాస్, పెరుక శ్రీనివాస్, పెరుమాండ్ల రవీందర్, మారం శ్రీనివాస్ యాదవ్, కళ్లెం రవీందర్ రెడ్డి, ఈర్ల స్వామి, నల్లాల అఖిల్, కొత్తూరు అజయ్, ఒరుగుల శేఖర్, సముద్రాల మల్లేశం, కనుమల్ల రాజశేఖర్, గుంటి స్వరూప, చిలుముల స్వప్న, బత్తిని తిరుపతి, కళ్యాణం శ్రీనివాస్, వలిఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారిని సన్మానించిన టిఎన్జీవో నాయకులు

**సూర్య కరీంనగర్**



అసిస్టెంట్ ఎగ్జామినేర్ ఆఫ్ అకౌంట్స్ మున్సిపల్ కార్పొరేషన్ లో శ్రీనివాసరావు పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసిన టిఎన్జీవో, స్టేట్ ఆడిట్ ఉద్యోగుల నాయకులు ఈ సందర్భంగా బోకే శాలువాలతో ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిప్యూటీ డైరెక్టర్ స్టేట్ ఆడిట్ రాజ్ కుమార్ హాజరైనారు. జిల్లా టిఎన్జీవోల అధ్యక్షులు ఎంప్లాయ్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో అతిథులుగా విచ్చేసినటువంటి స్టేట్ ఆడిట్ నాయకులు విజయేంద్రారెడ్డి సురేందర్ రెడ్డి తిరుపతిరెడ్డి వెంకటేశులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల పట్టణ అధ్యక్షులు రాజేష్ భరద్వాజ్ రాజేశ్వరరావు స్టేట్ ఆడిట్ నాయకులు ఉద్యోగులు కిషన్ సుజావుద్దీన్ పవన్ మానస బాలగంగాధర్ తిలక్ వంశీ చిరంజీవి ఫయాజ్ శంకరయ్య తదితర ఉద్యోగులు ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాం ను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్

**సూర్య కరీంనగర్**



జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాంను గురువారం అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ ఆర్డిఓ కే.మహేశ్వర్ రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం ల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాం వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవియం గదుల వి వి ప్యాట్ గదుల ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కే.మహేశ్వర్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బిఆర్ ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్ , బిజెపి పార్టీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్, ఎంఐఎం పార్టీ ప్రతినిది బర్కత్ ఆలీ, టిడిపి పార్టీ ప్రతినిది కళ్యాడపు ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**- జిల్లా విద్యాధికారి పిలుపు**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని టవర్ సర్కిల్ నందు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు, జ్యూట్ బ్యాగుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి మొండయ్య మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని , ప్రతి ఒక్కరూ తనకు తానుగా పాలిథిన్ బ్యాగులను నిషేధించాలని ప్లాస్టిక్ వలన అనారోగ్యాల పాలవుతూ క్యాన్సర్ వ్యాధి బారిన పడకుండా ఉండాలని పిలుపునిచ్చారు. పట్టణ అవొపా అధ్యక్షులు నలుమాచు సుదర్శనం మాట్లాడుతూ మనకై మనకు ప్లాస్టిక్ బ్యాగులు వాడకుండా ఉన్నట్లయితే ప్లాస్టిక్ నిషేధమై అందరూ ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉంటుందని తెలియజేస్తూ కరపత్రాలను మరియు జ్యూట్ బ్యాగులను టవర్ చుట్టూ పండ్ల వ్యాపారులకు కూరగాయల వ్యాపారులకు అవగాహన కల్పిస్తూ అందించారు.ఈనాటి అవగాహన కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన వైశ్య సేవా కేంద్రం అధ్యక్షులు చిదురు సురేష్ జిల్లా అవొప అధ్యక్షులు కొమురవెల్లి వెంకటేశం జిల్లా డి సి ఈ బి సెక్రెటరీ స్వదేశీ కుమార్ సర్వ శిక్ష అభియాన్ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, రాష్ట్ర అవొప ఉపాధ్యక్షులు సామనారాయణ, పట్టణ అవొపా ఉపాధ్యక్షులు వైశ్య సేవా కేంద్రం డైరెక్టర్ నలుమాచు చంద్రశేఖర్, గజవాడ శ్రీనివాస్, పట్టణ అవొప పాలకవర్గ సభ్యులు గోగుల రామన్న, నీరుమల్ల శంకర్, ముత్యాల సతీష్ కుమార్, మాడూరి లచ్చయ్య, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొని జూట్ బ్యాగులను టవర్ పరిసర ప్రాంతాల్లో అందించారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**- సీనియర్ సివిల్ జడ్జి కె వెంకటేష్**

**సూర్య తిమ్మాపూర్**




ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జాతీయ న్యాయ సేవాధి కార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీని యర్ సివిల్ జడ్జి కె వెంకటేష్ ఆధ్వర్యంలో ఎల్ఎండి కాలనీలోని దుర్గాబాయి దేశ్ ముక్ మహి ళా శిశు వికాస కేంద్రంలో మొక్కలను నాటి పర్యావరణాన్ని రక్షించు కోవడం కోసం అవగాహన కల్పించారు.అనంతరం ఏర్పాటైన సమావేశంలో మాట్లాడుతూ మొక్కలు కార్బన్ డై యాక్సైడ్ ను గ్రహించి మన జీవితానికి కావలసిన ఆక్సిజన్ ని అందిస్తాయని ప్రతి మనిషి ఒక మొక్కను నాటి పర్యావరణాన్ని రక్షించాలని, వృక్షో రక్షిత రక్షితః వృక్షాలను మనం రక్షిస్తే మనల్ని వృక్షాలు రక్షిస్తాయని ఈ సందర్భంగా తెలిపారు, ఇప్పుడు వాతావ రణం లో వస్తున్న మార్పులకి మనము వృక్షాలని నిర్లక్ష్యం చేయడమే కారణ మని తెలిపారు, పర్యావరణ, గృహహింస, మోటారు వాహనాల చట్టాలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న మహిళలకు చట్టపరమైన సందేహాలను నివృత్తి చేశారు ఇట్టి కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి తో పాటు, మహిళా శిశువికాస కేంద్రం జిల్లా మేనేజర్ సుధారాణి, లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు అవుదరి కిరణ్ కుమార్,నిర్వాహకులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

**-సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్**



భూసంబంధ సమస్యలున్న ప్రతిఒక్కరు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.కొత్తపల్లి మండలం ఎల్గందల్ లో జరిగిన రెవెన్యూ సదస్సుకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సదస్సుకు హాజరైన ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ధరణితో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఆసమస్యలకు పరిష్కారం చూపాలనే భూభారతి తీసుకువచ్చిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకుని రసీదు తీసుకున్న వెంటనే అధికారులు విచారణ జరిపి పరిష్కారం చేస్తారని అన్నారు. గతంలోలాగా ఆఫీసుల చుట్టూ తిరుగాల్సిన అవసరం లేదని అధికారులే మీవద్దకు వచ్చి విచారణ జరిపి సమస్యలను పరిష్కరిస్తారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి తహశీల్దార్ వెంకట లక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ సుమలత,ఆర్ఐలు రజనీ కుమార్, నదీం, సీనియర్ అసిస్టెంట్ సోనియా,కాంగ్రెస్ నాయకులు శ్రవణ్ నాయక్,స్వామి గౌడ్,నిమ్మల అంజయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,ఆరే.మల్లేశం,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రణవ్ ను అభినందించిన విజయరమణారావు

**సూర్య జమ్మికుంట**



హైదరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఇంచార్జ్ ప్రణవ్ పనితీరు ను పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రశంసించారు పెద్దపల్లి శాసనసభ్యులు చింత కుంట విజయరమణారావు ను అయన నివాసం లో హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఓడితేల ప్రణవ్ మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా పార్టీ నిర్మాణంపై పలు సూచనలు చేశారు.హుజురాబాద్ లో ప్రణవ్ మంచి ప్రదర్శన కనబరుస్తున్నారని కొనియాడారు.ఇదే విధానాన్ని కొనసాగిస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి మంచి సీట్లు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి,టౌన్ ప్రెసిడెంట్ సుంకరి రమేష్,ఇల్లందకుంట దేవాలయ మాజీ చైర్మన్ దేశిని కోటి,యూత్ కాంగ్రెస్ నాయకులు రవి,యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సజ్జు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దమల్ల రవి,అజయ్,ప్రణయ్,సాయి,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ పనులను పర్యవేక్షించిన ఎస్ఈ

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ టౌన్ డివిజన్ పరిధి లోని కొత్తపల్లి సెక్షన్ లో 33/11 కేవీ నూతన సబ్ స్టేషన్ పనులను ఎస్ఈ మేక రమేష్ పర్యవేక్షించి సూచనలు చేశారు.అయిన మాట్లాడుతూ కొత్తపల్లి సెక్షన్లో ఈ నూతన సబ్ స్టేషన్ తో రెండు సబ్స్టేషన్లు ఏర్పాటయితున్నాయని వీటిని త్వరితగతిన అధికారులు పూర్తి చేయాలని ఆదేశించినారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రభుత్వ కార్యాలయాలకు కాలేజీలకు రైతులకు వినియోగదారులకు నిరంతరంగా నాణ్యమైన విద్యుత్తును అందించుటకు ఉపయోగపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో DEలు జంపాల రాజం పి చంద్రమౌళి ADEs నాయిని అంజయ్య గాదం రఘు ,శ్రీనివాస్ కట్ల నిఖిల్ , అమరు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధ రైతుపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

**సూర్య గంగాధర**

ఖానాపూర్ మండలం పాత ఎల్లాపూర్ లో జరిగిన భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులో అధికారులకు తన సమస్య వివరించేందుకు వెళ్లిన వృద్ధ రైతుపై దాడి ప్రజా పాలనా పేరిట ప్రభుత్వం చేస్తున్న నియంత పాలనకు నిదర్శనమని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్న ప్రజా పాలన నిజస్వరూపమని ఆ న్నారు. నాడు లగచర్లలో లంబాడి రైతన్నలపై బేడీలు వేసిన కాంగ్రెస్, నేడు ఖానాపూర్‌లో వృద్ధ రైతు మెడలు పట్టి ఈడ్చికెళ్ళిన ఘటనలను యావత్ తెలంగాణ సమాజం గ్రహిస్తుందనీ.. అన్నారు. రైతుల గొంతు నొక్కే పాలన ఎన్నటికీ నిలబడదనీ,ఈ దారుణ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. యావత్ రైతన్నల గుండెను గాయపరచిన కాంగ్రెస్ ప్రభుత్వం ఘటనపై రైతాంగానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

**సూర్య - మానకొండూర్ :**



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కాకతీయ టయోటా కరీంనగర్ వారు నగరంలో ర్యాలీ నిర్వహించి ప్రజల్లో పర్యావరణ ఆవశ్యకత గురించి అవగహన కల్పించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలంటూ బైపాస్ లోని కాకతీయ టయోటా షోరూం నుండి హౌసింగ్ బోర్డ్ సర్కిల్ వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం కాకతీయ టయోటా సిబ్బంది మాట్లాడుతూ చెట్లు నాటడం వలన సకల జీవులు బతకడానికి ఆక్సిజన్ అందిస్తాయన్నారు. చెట్లను నాటడం వలన వర్షాలు కురవడానికి తోడ్పడుతాయని కనుక ప్రతి ఒక్కరు విధిగా ఒక మొక్కను నాటాలని వారు కోరారు. ప్లాస్టిక్ వాడకుండా వీలైనంత తగ్గించుకోవాలని, ప్లాస్టిక్ వలన పర్యావరణాన్ని కలుషితం చేయడంతో పాటు ఎన్నో భయంకర వ్యాధులు వ్యాపించడానికి కారణం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ కాకతీయ టయోటా సిబ్బంది, తదితలులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్**




కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక మంచిర్యాల చౌరస్తాలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి మజ్జిగ పాకెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థి నాయకుడిగా, ఉస్మానియా ఉద్యమ కెరటంగా, మచ్చలేని మనిషిగా పేరు తెచ్చుకున్న మేడిపల్లి సత్యం గారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని రాబోయే రోజుల్లో ఇంకా ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఇప్పటికే చొప్పదండి నియోజకవర్గంలో మేడిపల్లి సత్యం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు అక్కడి ప్రజలు నీరాజనం పడుతున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెన్న రాజ మల్లయ్య ఎస్సీ సెల్ కన్వీనర్లు జీడి రమేష్, జుంజుపల్లి వివేక్ కాంగ్రెస్ నాయకులు కాడె శంకర్, దండి రవీందర్, కుర్రపోచయ్య, కిమ్ ఫహాద్, ధన్న సింగ్, మేడి అంజయ్య, తంగేళ్ల కిరణ్, వెన్నం రజిత రెడ్డి, మేకల నరసయ్య, తీట్ల ఈశ్వరి, ఆమీర్, పెద్దిగారి తిరుపతి, గడమండ్ల శ్రీనివాస్, ములకల కవిత యోనా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ బడుల బలోపేతం

**- డిసిసి జనరల్ సెక్రెటరీ తాళ్లపెల్లి సంపత్ గౌడ్**

**- యుటిఎఫ్ బడిబాట ప్రచారానికి మద్దతు**

**సూర్య మానకొండూరు**



కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలోనే ప్రభుత్వ బడులు బలోపేతం చేయబడ్డా యని జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ తాళ్లపల్లి సంపత్ గౌడ్ పేర్కొన్నారు.యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ ఆధ్వర్యంలో మానకొండూరు మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టిన బడిబాట ప్రచారంలో పాల్గొని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభు త్వ పాఠశాలల్లో చేర్పించాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రభుత్వంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ప్రభుత్వ బడుల్లో ఎలక్ట్రిసిటీ, త్రాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణం,మైనర్ మరమ్మత్తులు వంటి మౌలిక సౌకర్యాల కల్పన జరిగి ఆధునీకరించ బడ్డాయన్నారు.2024 డిఎస్సీ ద్వారా11000 పైచిలుకు ఉపాధ్యాయ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసిందన్నారు.నిష్ణాతులైన ఉపాధ్యాయులచే గుణాత్మక బోధన అందించబడి భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను అవలీలగా అధిగమించే శారీరక మానసిక దృఢవికాసం ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకే సొంతం అన్నారు.ప్రచారంలో కాంగ్రెస్ గంగిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రామకృష్ణ,ఎంపీటీసీ సంపత్,కాంగ్రెస్ నాయకులు రావుల చిన్న గౌడ్,నిఖిల్,దేవదాసు, జగ్గయ్య పాల్గొన్నారు.

# విద్యార్థులూ.. కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుకోవాలి

**- ఫోన్ కు దూరంగా ... పుస్తకాలకు దగ్గర ఉండాలి - చదువు ,క్రమశిక్షణతో జీవితంలో ఉన్నత స్థానాలకు..**

**- కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఆధునిక కాలంలో కంప్యూటర్ వినియోగం అత్యవసరమైందని.. విద్యార్థులు కంప్యూటర్ పై పట్టు పెంచుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కలెక్టరేట్ లోని చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బేసిక్ కంప్యూటర్ స్కిల్స్, ఫోటోషాప్ పై నిర్వహించిన సమ్మర్ క్యాంప్ శిక్షణ తరగతులు ముగిశాయి. గురువారం శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఫోన్ కు



దూరం ఉండి పుస్తకాలకు దగ్గర ఉండాలని విద్యార్థులకు సూచించారు. చదువు, క్రమశిక్షణను నమ్ముకుంటే ఉన్నత స్థానాలకు ఎదుగుతామని.. దీంతో సమాజంలో గౌరవం వస్తుందన్నారు. ప్రతిరోజు కంప్యూటర్ పై ప్రాక్టీస్ చేయాలన్నారు. హెూంవర్క్ గా ఒక పేజీ టైప్ చేసి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తయారు చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. ఇది భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుత ుందన్నారు.త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ఇంటర్ విద్యార్థులకు కూడా కంప్యూటర్ పై శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా నియంత్రణ అధికారి అశోక్ రెడ్డి, ప్రాంతీయ శిక్షణ కేంద్రం మేనేజర్ వెంకట రాంబాబు, ప్రోగ్రాం ట్రైనర్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

# విద్యార్థుల విద్యాసామర్థ్యాల పెంపుకు కృషి చేయాలి

**- కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

విద్యార్థుల విద్య సామర్థ్యాల పెంపునకు కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు,ఎంఈఓ లు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.గురువారం పెద్దపల్లి అమర్ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర లో జరిగిన కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, ఎంఈఓ ల వర్క్ షాప్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూన్ 12 నుండి విద్యా సంవత్సరం మొదలవుతుందని కావున పాఠశాల ప్రారంభం నుండే విద్యార్థుల యొక్క అభ్యాసన సామర్థ్యాలను పెంచడంలో ప్రతి ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ విద్యా సంవత్సరం ప్రారంభం కంటే ముందే ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు హెడ్మాస్టర్, ఎంఈఓ లు అందరూ కూడా వృత్యంత్ర శిక్షణ పొంది ఉన్నారని ,కావున బోధన నైపుణ్యాలను మెరుగుపరుచుకొని ప్రతి



విద్యార్థి యొక్క బోధన సామర్థ్యాలను పెంచాలని గత సంవత్సరం ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ .ఎల్. ఎన్ అంత్య పరీక్షలో 69% అచీవ్మెంట్ పొందడం జరిగిందని, ఈసారి విద్యార్థులు ధారాళంగా చదవడంలో అర్థం చేసుకొని రాయడంలో, గణిత సామర్థ్యాలను పెంచడంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, ఎంఈఓ లు ప్రతినెల జరిగే కాంప్లెక్స్ సమావేశాలలో ప్రత్యేక శ్రద్ధ చూపుతూ 85% అచీవ్మెంట్ ప్లానింగ్ చేసుకోవాలని దీనికి అన్ని విధాలుగా జిల్లా విద్యాశాఖ సహాయ సహకారాలు అందిస్తుందని, ప్రతినెల సందర్శించిన పాఠశాలలో సమీక్షలు నిర్వహించి ఎక్కడైతే సామర్థ్యాలు పెంచాలో అక్కడ ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పెంచడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మాధవి, ఏ.ఎం.ఓ. పి.ఎం షేక్ ,ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాది రాష్ట్రాల సీట్లు పెంచుకునేందుకు కుల గణన

**- దేశంలో నరేంద్ర మోడీ నియంతృత్వ పాలనపై ఉద్యమం - మావోయిస్టు పార్టీని అంతం చేయడం సాధ్యం కాదు**

**- రాష్ట ప్రభుత్వం స్థానిక ఎన్నికలు వెంటనే నిర్వహించాలి. - సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి**

**సూర్య కరీంనగర్**

కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యంలో రాజ్యాంగ విరుద్ధ పాలన కొనసాగిస్తోందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు. మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి దుయ్యబట్టారు. మోడీ నియంతృత్వ పోకడతో ఉత్తరాధి రాష్ట్రాలకు పెద్దపీట వేస్తూ దక్షిణాదిపై చిన్నచూపు చూస్తున్నారన్నారు. ఉత్తరాది రాష్ట్రాల సీట్లు పెంచుకునేందుకే కులగణన అన్నారు. దక్షిణాది రాష్ట్రాలు సీట్లు తగ్గింది అన్యాయం చేస్తారన్నారు. ప్రజాస్వామ్యాన్ని భూనీ చేసే విదంగా మనువాద సిద్ధాంతం పాటించే ఆర్ఎస్ఎస్ ఏజెండాను అమలు చేస్తున్న మోడీ ప్రభుత్వంపై భవిష్యత్తు ఉద్యమ కార్యచరణకు సిద్ధమయ్యామన్నారు. గురువారం కరీంనగర్ బద్దం ఎల్లారెడ్డి భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాకిస్తాన్ ఉగ్రవాదులపై కగార్ ఆవరేషన్ పేరిట యుద్ధం చేసి చర్చలు జరిపారు కానీ మావోయిస్టులతో చర్చలు జరిపి పరిష్కరించడం లేదన్నారు.మావోయిస్టులను అంతం చేయాలని మోడీ, అమిత్ షా కంకణం కట్టుకున్నాడన్నారు. ప్రశ్నించే గొంతు ఉండకూడదని చూస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యంపై కేంద్ర ప్రభుత్వం దాడి




చేస్తోందన్నారు. నియంతృత్వ పాలనతో బానిసలుగా ఉండే పరిస్థితి నెలకొందన్నారు. మావోయిస్టు పార్టీని అంతం చేయడం సాధ్యం కాదన్నారు. మావోయిస్టులది సామాజిక ఆర్థిక నమస్య అన్ని శాంతియుతంగా మోడీ ప్రభుత్వం చరిష్కరించాలని కోరాడు. అభివృద్దిలో మాత్రం దక్షిణాదిపై నిర్లక్ష్యం చూపెడతారన్నారు. వక్షపాతం చూపెడితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో అణచివేస్తామంటే కుదరదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్నా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. రాజీవ్ంధీ హయాంలో సుసలిపాలన కోసం 78, 74వ రాజ్యాంగ సవరణలో ఉన్న విధంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికలను జాప్యం చేయడం సరికాదని, వెంటనే నిర్వహించి గ్రామ పంచాయతీ పెండింగ్ నిధులు విడుదల చేయాలన్నారు. సాగునీటి ప్రాజెక్టుల గురించి ప్రభుత్వం ఆలోచించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా అర్హులందరికీ మంజూరు చేయాలని కోరారు. నమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పోనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి, నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పైడిపల్లి రాజు, బండ రాజిరెడ్డిలు పాల్గొన్నారు

# సూర్య కథనానికి స్పందన

**సూర్య ముస్తాబాద్**



బుధవారం రోజున సూర్య తెలుగు దినపత్రికలో "సమస్యల వలయంలగా ముస్తాబాద్ 12వ వార్డు -మురుగు తీశారు...కుప్పలు ఎత్తటం మరిచారు... - గుంతల మాయంగా రోడ్డు" అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి స్పందించి గ్రామపంచాయతీ సిబ్బంది విధుల్లో నిమగ్న మయ్యారు. సపాయి కార్మికులు చెత్త కుప్పలను తొలగించారు, గుంతలను పూడ్చారు.చేసే పనులను తూతూ మంత్రంగా కాకుండా గ్రామంలోని అన్ని వార్డుల్లో తిరుగుతూ పూర్తిస్థాయి పారిశుద్ధ్యం పాటించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సూర్య ఎఫెక్ట్



# భూ సమస్యల పరిష్కారానికే రెవిన్యూ సదస్సులు

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**సూర్య సారంగాపూర్**

గత కొద్ది సంవత్సరాలుగా పెండింగులో ఉన్న పరిష్కారం కానీ సమస్యల పరిష్కారానికే రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం సారంగాపూర్ మండలంలోని రంగపేట గ్రామంలో భూ భారతి కార్యక్రమాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా రైతులు తమ సమస్యలను పరిస్కరించు కోవచ్చు అన్నారు.ఎక్కువగా భూభారతి కార్యక్రమంలో ఎలాంటి సమస్యలపై రైతులు అర్జీలు వస్తున్నాయని తహసిల్దార్ వహిదుద్దీను ను అడిగి తెలుసు కున్నారు.భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించాలని అధికా రులకు సూచించారు.ఆయన వెంట జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ గౌడ్, తహసిల్దార్ వహీదుద్దీన్, గిర్ధవారు వెంకటేష్,జూనియర్ సహాయకులు మల్లేష్, రాజేష్,రజిత, ఆఫీసు సిబ్బంది గంగరాజు, సంపత్, రాజేందర్, రాజేశ్వరి,మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వైన్స్

**- కొత్తపల్లి లో రోడ్డుపైనే వాహనాల పార్కింగ్**

**- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు**

**సూర్య కొత్తపల్లి**

నిబంధనలకు విరుద్ధంగా కొత్తపెల్లి పట్టణ కేంద్రంలోని వైన్స్ నడుస్తున్న ఎక్సైజ్ అధికారులు ఎవరు పట్టించుకోకపోవడంపై సర్వత్ర వాహన దారులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. కొత్తపెల్లి రహదారిపై వాహనాలు పార్కింగ్ చేయడం వల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని అదే విధంగా ప్రమాదాలు జరుగుతున్నాయని దీనిని గమనించి తక్షణమే ఎక్సైజ్ అధికారులు రహదారి వెంబడి ఉన్న మహేశ్వర వైన్స్ వేరే చోటికి మార్చాలని ప్రజలు కోరుతున్నారు.



# నిరుపేదలకు రావలసిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఎంపీడీఓ గోల్ మాల్

**-ఎంపీడీవో వైఖరిపై వెంటనే విచారణ జరపాలని కలెక్టర్ కు సిపిఐ నాయకుల విజ్ఞప్తి -సి పి ఐ పార్టీ నాయకులు నాగెల్లి లక్ష్మారెడ్డి**

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలములో 17 గ్రామాలల్లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపికలో నిబంధనలను పక్కనపెట్టి కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎంపీడీఓ లబ్ధిదారులను ఎంపిక చేశారని, ఎంపీడీవో పై పూర్తి విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఐ పార్టీ నాయకులు నాగెల్లి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ ప్రమేల సత్పతిని కలిసి ఫిర్యాదుచేసినట్లు చెప్పారు.ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అధికారులు,ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామసభలలో లబ్ధిదారుల ఎంపిక జరగాల్సి ఉన్నప్పటికీ నిబంధనలను తుంగలో తొక్కి అధికార పార్టీ నాయకులతో కలిసి అర్హులైన నిరుపేదలకు అన్యాయం చేశారని మండిపడ్డారు.ఎంతో మంది అర్హులైన వారు ఆయా గ్రామాల్లో ఇండ్లు లేక కిరాయి ఇండ్లల్లో ఉంటూ జీవిస్తున్నారని,కోట్లాది రూపాయల



విలువ చేసే భూములు ఉన్న వారికి ఇండ్లను కేటాయించి,అర్హులైన నిరుపేదలకు అన్యాయం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.నిరుద్యోగ యువతీ,యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ప్రభుత్వం ఇటీవల రాజీవ్ యువ వికాసం పథకం ప్రకటించిందని,యువ వికాసం పథకం కోసం ఎంతోమంది గంపెడు ఆశతో దరఖాస్తు చేసుకున్నారన్నారు.దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను కూడా గ్రామ సభలల్లో పెట్టకుండా, గ్రామాల వారిగా ఎంపీడీవో కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎంపిక చేయడంపై ఎంపీడీవో పై అనేక అనుమానాలు కలుగుతున్నాయన్నారు.ఎంపీడీవో కార్యాలయంలో అర్ధరాత్రి వరకు అధికార పార్టీ నాయకులను కూర్చోబెట్టుకొని ఎంపిక చేసినట్లుగా మండలం లో విస్తృతంగా ప్రచారం జరుగుతుందని అందుకు సీసీ కెమెరాల్లో దాగి ఉన్న వీడియోలే సాక్ష్యమని,వాటిని పరిశీలించి కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరినట్లు వారు చెప్పారు.చిగురుమామిడి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక విధానంపై,రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపికలో ఎంపీడీవో వైఖరి పై సమగ్రమైన విచారణ జరిపి,అర్హులైన నిరుపేదలకు ఇండ్లు,రాజీవ్ యువ వికాసం పథకం మంజూరీ చేసి అసలైన లబ్ధిదారులకు తగు న్యాయం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ చిగురుమామిడి మండల సమితి వైపున కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ జడ్పీటిసి అందె స్వామి,సిపిఐ మండల సహాయ కార్యదర్శి బూడిద సదాశివలు ఉన్నారు.

# భూభారతితో భూ సమస్యలు పరిష్కారం

**- ఇందుర్తి రెవెన్యూ సదస్సులో 277దరఖాస్తులు -రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్న తహసిల్దార్ ముద్దసాని రమేష్**

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామం లో భూభారతి కార్యక్రమములో భూ యజమాను లు,రైతులు తమ భూమి రికార్డుల్లో ఏమైనా తప్పులు ఉన్న, అర్హత ఉండి రెవిన్యూ రికార్డుల్లో పేర్లు నమోదు కాకపోయినా ఇతర భూ సమ స్యలు ఉన్న అన్ని గ్రామాల్లో నిర్వహించే భూభారతి రెవెన్యూ గ్రామ సభలను సద్విని యోగం చేసుకోవాలని చిగురుమామిడి తాహశీల్దార్ ముద్దసాని రమేష్ కోరారు. ఇందుర్తి గ్రామంలోని రైతు వేదికలో గురువారం ఏర్పాటు చేసిన భూభారతి రెవెన్యూ సదస్సులో తహసిల్దార్ మాట్లాడుతూ భూ భారతి చట్టంతో భూ సమస్యలు పూర్తిగా పరిష్కారం అవుతాయని, భూమి యజమానులకు పూర్తి హక్కులు కల్పించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని అమలు చేస్తుందని తాసిల్దార్ పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సుల్లో రైతులు దరఖాస్తు చేసుకున్న



సమస్యపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి పరిష్కరిస్తామని తెలిపారు.ఇందుర్తి రెవెన్యూ పరిధిలోని గాగిరెడ్డిపల్లె, ఓగులాపూర్, గునుకు లపల్లె గ్రామాల్లోని భూ సమస్యలు ఉన్న రైతుల నుండి మొదటి రోజు 277దరఖాస్తులను స్వీకరిం చినట్లు తహసిల్దార్ వివరించారు. అనంతరం రైతులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కాంతాల రామ్ రెడ్డి, వెన్నం రాజిరెడ్డిలు మాట్లాడుతూ గత ప్రభు త్వం అనాలోచిత నిర్ణయాలతో భూ యజమా నుల సమయం లేకుండానే భూములను ఇతర పేర్ల మీద మార్చారని, దీంతో బాధిత రైతులు రెవెన్యూ కార్యాలయంలో చుట్టూ తిరుగుతూ మానసికంగా కృంగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రెవెన్యూ వ్యవస్థలో నాడు చేసిన తప్పులతో రైతులు ఇబ్బంది పడవద్దు అనే లక్ష్యం తో కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని పక్కాగా అమలు చేస్తుందని గడ్డం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.రైతుల వద్దకే వచ్చి రైతుల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభు త్వం చేస్తున్న కృషిని రైతులు ప్రజలు హర్షిస్తున్నా రని,కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలిపారు. ఓగులాపూర్ గ్రామానికి చెందిన బండి పోచవ్వ,చింతగట్టు ఐలవ్వ, నరసయ్య, జెల్లా శివాజీ,జెల్ల భవానిలు చాలా సంవత్సరాలుగా తమ భూ సమస్యలు పరిష్కారం కావడం లేదని రెవెన్యూ సదస్సు వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రెవెన్యూ సదస్సులో డిప్యూటీ తహసిల్దార్ స్వరూప రాణి, ఆర్ఐలు అరుణ్ కుమార్,తారా దేవి, రెవిన్యూ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ఈ నెల 6 నుండి 11 వరకు నిర్వహించాలని జిల్లా విద్యాధికారి రాము గురువారం ఒక ప్రకటనలో అన్నారు. ఉత్తర్వులలోని షెడ్యూల్ ప్రకారం ఇచ్చిన మార్గదర్శకాల అనుగుణంగా గ్రామసభ తో ప్రారంభించుకొని 11వ తేదీ నాటి సమావే శం తో బడిబాట కార్యక్రమాన్ని ముగించాల న్నారు. కార్యక్రమానికి సంబంధించి ప్రతిరోజు నిర్వహించే కార్యక్రమాల వివరాలు గ్రామ



సభలు, విలేజ్ ఎడ్యుకేషన్, రిజిస్టర్ అప్డేషన్, ప్రచార సాధనాలు, సహకరించిన వారి వివరాలు ,డోర్ టు డోర్ సర్వే వివరాలు ,అంగన్వాడి 5సం" నిండిన వయసు గల పిల్లల వివరాలు ,తల్లిదండ్రులకు పాఠశాలలపై అవగాహన కల్పించిన వివరాలు అన్నింటిని రోజువారిగా చేపట్టిన కార్యక్రమాల మినిట్స్ ను బడిబాట రిజిస్టర్ ఏర్పాటు చేసుకొని అందులో నమోదు చేయాలని సూచించారు. డ్రాప్ అవుట్లును నిరక్షరా స్యులను గుర్తించి సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వండి.టెక్స్ట్ బుక్స్ , నోట్ బుక్స్ ఏకరూప దుస్తులను సిద్ధంగా ఉంచుకొని విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకోవాలి. సంబంధిత అధికారులకు ఎప్పటికప్పుడు బడిబాటకు సంబంధించినటువంటి కార్యక్రమాల వివరాలు ,డాటా రోజు వారిగా సరియగు సమాచారాన్ని ఇచ్చి డాటాను రోజూ అప్డేషన్ చేయాలి అని ఆదేశించారు. పాఠశాలల్లో గణనీయమైనటువంటి నమోదును సాధిం చేలా బడిబాటను విజయవంతం చేసేలా అందరి సహకారంతో కృషి చేయాలని సూచించారు.

# ఏండ్ల భూ సమస్యలను రిష్కరించుకోవచ్చు

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువాడి కృష్ణారావు**

**సూర్య ఇబ్రహీంపట్నం**

భూ సమస్యలను భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవచ్చునని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువాడి కృష్ణారావు అన్నారు. గురువారం మండలంలోని అమ్మక్కపేట గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సును సందర్శించారు. ఈ



సందర్భంగా రైతులు ఏ ఏ సమస్యల మీద దరఖాస్తులు పెట్టుకుంటున్నారు డిప్యూటీ తాసిల్దార్ ప్రసాదును అడిగి తెలుసుకున్నారు. ఎక్కువగా సాదా బైనామాలపై దరఖాస్తు చేసుకుంటున్నట్లు ఆయన కృష్ణారావుకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత కెసిఆర్ పదేళ్ల పాలనలో రైతుల భూ సమస్యలు పరిష్కరించలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాగానే రైతుల భూ సమస్యలను పరిష్కరించాలని ధరణి ద్వారా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నారు. ఈ సదస్సుల్లో రైతులు తరబడి ఉన్న తమ భూ సమస్యలను పరిష్కరించుకోవడానికి దరఖాస్తులు చేసుకుంటే పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తారని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు అమ్మక్కపేట రెవెన్యూ సదస్సులో 13 మంది గోదురు రెవెన్యూ సదస్సులో 58 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు తహసిల్దార్ వరప్రసాద్ తెలిపారు కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి నాయకులు భాస్కర్ రెడ్డి డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్ ఆర్ఐలు రేవంత్ రెడ్డి రమేష్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

**సూర్య సారంగాపూర్**

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీడీవో చౌడారపు గంగాధర్ అన్నారు. అంతర్జా తీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం సారంగాపూర్ మండలంలోని



అర్పపల్లి గ్రామంలో మొక్కలు నాటి నీరు పోశారు. ప్రతి ఒక్కరు ఒక మొక్కను దత్తత తీసుకొని పెంచాలని అన్నారు.ఈ కార్యక్రమం లో టెక్నికల్ అసిస్టెంట్ స్వప్న, పంచాయతీ కార్యదర్శి, సర్వ శ్రేష్ఠ ఫీల్డ్ అసిస్టెంట్ రవి ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలోనే విద్యార్థులను చేర్పించండి

**- కథలాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు అర్జున్**

**సూర్య - కథలాపూర్**

ప్రభుత్వ పాఠశాలలలోనే విద్యార్థులను చేర్పించాలని కథలాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మారంపల్లి అర్జున్ అన్నారు.మండలంలోని ఊటుపల్లి గ్రామంలో



గురువారం ఉపాధ్యాయులతో ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు.విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ విద్యార్థులకు కావలసిన వసతులు ప్రభుత్వం కల్పిస్తుందని అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థుల పేర్లను నమోదు చేసుకొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మామిడి పెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఆల్లె పరమేశ్వర్, సంక చంద్ర శేఖర్, నల్ల రాజయ్య, అంబటి రవి,సుధాకర్, క్రిష్ణ రావు,జగన్, ప్రవీణ్, బాల కిసాన్ తదితరులు ఉన్నారు.

# పండ్లు పంపిణీ

**సూర్య రామడుగు**

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదినం సందర్భంగా లిరామడుగు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అనుపురం పరుశురాం గౌడ్ లి ఆధ్వర్యంలో దేశరాజు పల్లి లోని ప్రశాంతి భవన్ లో కేక్ కట్ చేసి అనాధ



వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున్రెడ్డి రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జవాజి హరీష్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాపూరాజు నేరేళ్ల మల్లేశం, చొప్పదండి అనిల్,మధు,సంతోష్ అజయ్,మహేష్ ,సాయి, సాగర్ ముషా కార్యకర్తలు పాల్గొన్నారు..

# అట్టహాసంగా అమృత్ 2.0 వందరోజుల కార్యక్రమం

**సూర్య,రాయికల్**



అమృత్ 2.0 వందరోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా రాయికల్ పట్టణంలోని పెద్ద చెరువు కట్టపై పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్య ంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహిం చారు.మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ మాట్లాడుతూ,"అమృత్ 2.0 ద్వారా పర్యావరణ పరిరక్షణ,నీటి నిర్వహణ,పట్టణ అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నాం అన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాలను విజయ వంతంగా కొనసాగిస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటి,మెప్మా డీఎంసీ సునీత,టీఎంసీ శరణ్య,మెప్మా ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

**- సుస్థిరమైన పర్యావరణంతోనే భావితరాల మనుగడలి - సుస్థిరమైన పర్యావరణంతోనే భావితరాల భవితవ్యం**

**- ప్లాస్టిక్ రహిత పర్యావరణాన్ని సృష్టించడం కీలకం**

**సూర్య కొత్తపల్లి.........**

శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వం ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల ఆటానమస్ వృక్షశాస్త్ర విభాగం, జంతు శాస్త్ర విభాగం, జాతీయ సేవా పథకం మరియు ఎకో క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాల అటానమస్, కాకతీయ ప్రభుత్వ కళాశాల అటానమస్ హనుమకొండ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల రంగసాయిపేట వరంగల్ సహకారంతో ఒకరోజు జాతీయ ఆన్లైన్ సెమినార్ నిర్వహించడం జరిగింది. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ పేర్కొన్నారు. ఈ ఆన్లైన్ సెమినార్ కి ముఖ్య వక్తక ప్రొఫెసర్ డబ్ల్యూ జి ప్రసన్నకుమార్ గారు వ్యవహరించారు వీరు మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవ ఆవశ్యకత పర్యావరణం పట్ల ప్రజల భాగస్వామ్యం విద్యార్థుల భాగస్వామ్యం కళాశాలల భాగస్వామ్యం మొదలైన అంశాలను కూలంకషంగా వివరించారు తదనంతరం రిసోర్స్ పర్సన్ గా ఉస్మానియా విశ్వవిద్యాలయం వృక్షశాస్త్ర విభాగ ఆచార్యులు ఏ విజయభాస్కర్ రెడ్డి గారు మాట్లాడుతూ సుస్థిరమైన పర్యావరణం ప్లాస్టిక్ రహిత సమాజం సృష్టించడం మన అందరి బాధ్యత అని ప్రజల భాగస్వామ్యంతోనే




యువకుల భాగస్వామ్యంతోని ఆరాధకరమైన పర్యావరణాన్ని సృష్టించవచ్చని పర్యావరణ సమస్యల వల్ల ప్రజల ఆరోగ్యం జీవ ఆవరణ వ్యవస్థలు దెబ్బతిని విపరీతమైన వ్యాధులు విస్తరిస్తాయని వ్యాధి రహిత సమాజం కోసం అందరూ ముందే మేలుకోవాలని సూచించారు. 150 మైక్రాను ల కంటే తక్కువ పరిమాణంలో ఉన్న ప్లాస్టిక్ ను వాడకూడదని, ప్లాస్టిక్ నిషేధించకపోతే క్యాన్సర్ తో కుటుంబాలు అర్థాంతరంగా నష్టపోతారని, దీనివలన సామాజిక ఆర్థిక నష్టంతో పాటుగా ఆరోగ్య సమస్యలు తీవ్రమవుతాయని ప్లాస్టిక్స్ ను నిషేధించాలని ప్లాస్టిక్స్ ప్రత్యామ్నాయంగా మాత్రమే జ్యూట్ బ్యాగులను గాని, సూపర్ బ్యాగులను గాని, క్లాత్ బ్యాగులను గాని వాడితే పర్యావరణ హితులవుతారని, పర్యావరణ ప్రేమికులవుతారని, పర్యావరణ మిత్రులు అవుతారని ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ పేర్కొన్నారు.కార్యక్రమానికి ఆర్గనైజింగ్ సెక్రటరీగా డాక్టర్ పడాల తిరుపతి వృక్షశాస్త్ర సహాయ ఆచార్యులు జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ అధికారి శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అటానమస్ కరీంనగర్ వ్యవహరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి నితిన్, డాక్టర్ తాళ్లపల్లి రాజయ్య, డాక్టర్ కే రజనీలత, డాక్టర్ ఈ కోమల, డాక్టర్ యుగేందర్, డాక్టర్ తిరు కోవెల శ్రీనివాస్, డాక్టర్ ప్రమోద్, డాక్టర్ జి చంద్రయ్య డాక్టర్ సుజాత, డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి, డాక్టర్ కే కిరణ్ మై, డాక్టర్ తాహీరు హుస్సేన్, డాక్టర్ రాధాకృష్ణ, డాక్టర్ కళాజ్యోతి, డాక్టర్ తోట మహేష్, డాక్టర్ ప్రీతి, డాక్టర్ బి రమ్య, డాక్టర్ ఆసంపల్లి స్వరూప రాణి, డాక్టర్ మహమ్మద్ తాజుద్దీన్, డాక్టర్ ఈ సమత, డాక్టర్ డి సుజాత, డాక్టర్ గోగి కార్ భగీరథ, డాక్టర్ డి పార్వతి, డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ మాలతి లత, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ నాంపల్లి లింగన్న, తెలంగాణ యూనివర్సిటీ ప్రొఫెసర్ హలీం ఖాన్ తో పాటు 430 మంది రిజిస్ట్రేషన్ చేసుకొని తొమ్మిది రాష్ట్రాల నుంచి డిగ్రీ కళాశాల ఆచార్యులు సహాయ ఆచార్యులు వివిధ విశ్వవిద్యాలయ సహాయ ఆచార్యులు ఆచార్యులు జూనియర్ కళాశాల అధ్యాపకులు టీచర్లు అదేవిధంగా విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.



## ఎన్టీపీసీ లో గ్రీన్ వాక్, మాస్ ప్లాంటేషన్

**సూర్య-గోదావరిఖని:**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని గురువారం ఇక్కడి ఎన్టీపీసీ కి చెందిన రామగుండం, తెలంగాణ ప్రాజెక్ట్ ఉన్నతాధికారులు ఆ సంస్థకు చెందిన టౌన్ షిప్ లో గ్రీన్ వాక్, మాస్ ప్లాంటేషన్ చేపట్టారు. ఈ సందర్భంగా ఇక్కడి ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత నేతృత్వంలో ఎన్టీపీసీ లోని ప్రధాన షాపింగ్ కాంప్లెక్స్ వద్ద గ్రీన్ వాక్ యొక్క ఉత్సవ ఫ్లాగ్-ఆఫ్‌తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇక్కడి నుంచి టౌన్ షిప్ లోని మహాత్మా గాంధీ స్టేడియం వద్దగల ప్లాంటేషన్ సైట్‌లో అధికారులు, ఉద్యోగులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పర్యావరణ దినోత్సవ ప్రతిజ్ఞను ఈడి సమంతా ఆంగ్లంలో, తెలంగాణ ప్రాజెక్ట్ జిఎం (ఓఅండ్ఎం) ముకుల్ రాయ్ హిందీలో చేపిస్తూ పర్యావరణ పరిరక్షణ పట్ల సమిష్టి బాధ్యతను గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సమంత మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. దైనందిన జీవితంలో స్థిరమైన, పర్యావరణ అనుకూల పద్ధతుల ద్వారా పర్యావరణ పరిరక్షణకు చురుగ్గా సహకరించే వ్యక్తులను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. దీని ద్వారా ఇతరులను ప్రేరేపించడానికి, ప్రోత్సహించడానికి ఇటువంటి ఉత్తమ అభ్యాసాలను గుర్తించి భాగస్వామ్యం చేయాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే చొరవలో భాగంగా, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఉద్యోగులు, సిఐఎస్ఎఫ్ సిబ్బంది, చట్టబద్ధమైన ఏజెన్సీలు, ఇతర వాటాదారులకు జనపనార సంచులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సామూహిక ప్లాంటేషన్ డ్రైవ్ లో 200 పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత, సీనియర్ సభ్యులు, ముఖ్య అధికారులు, యూనియన్, అసోసియేషన్ల ప్రతినిధులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 'ఖని' లో ఘనంగా కోలేటి దామోదర్ జన్మదిన వేడుకలు

**సూర్య-గోదావరిఖని:**

తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, నాగలింగేశ్వర స్వామి దేవాలయం నిర్మాణకర్త కోలేటి దామోదర్ జన్మదిన వేడుకలు గురువారం పట్టణంలో ఆయన అభిమానులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. వీర్లపల్లి లోని శ్రీ ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పి.టి.స్వామి, గోదావరిఖని పట్టణ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు చీదురాల రవీందర్, తెలంగాణ ఆర్యవైశ్య విద్యావంతుల రాష్ట్ర అధ్యక్షులు బల్లు చంద్రప్రకాష్ గుప్త, కిరాణా మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు చొక్కారపు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న కోలేటి దామోదర్ తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. పెద్దపల్లి జిల్లాలోని రాగినెడు గ్రామంలో సుమారు మూడు కోట్ల రూపాయలతో స్వయంభు నాగలింగేశ్వర స్వామి దేవాలయం నిర్మించడం జరిగిందని, ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను చేపట్టి సమాజానికి సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఇంకా ఈ కార్యక్రమంలో తాటి పెల్లి రాజకుమార్, చింతకింది కృష్ణ, అప్పల విలాస్, రేణికుట్ల చందర్, చిట్టిమల్ల కిషోర్, వెంకట ముత్యం, కోటగిరి శ్రీనివాసరావు(వాసు) తదితరులు పాల్గొన్నారు. ముందుగా కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేయగా, అనంతరం వృద్ధాశ్రమంలోని వారికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా రామగుండం పట్టణంలో తబిత ఆశ్రమంలో కోలేటి దామోదర్ పుట్టినరోజు సందర్భంగా మద్ది అన్వేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే గోదావరిఖని పట్టణంలోని ఎం.డి.హెచ్.డబ్ల్యు.ఎస్ ఆశ్రమంలో కోలేటి సేవాదళ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ యూత్ లీడర్ పల్లె రమేష్ కోలేటి దామోదర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు.




## పర్యావరణాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత

**- ఎంపిడివో బద్రి శైలజారాణి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



పర్యావరణాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రామగిరి ఎంపిడివో బద్రి శైలజారాణి అన్నారు. రామగిరి మండలం లో పర్యావరణ పరిరక్షణ లో భాగంగా అన్ని గ్రామ పంచాయతీ పరిధిలలో "అమ్మ పేరు మీద ఒక మొక్క నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడివో బద్రి శైలజారాణి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం లేకుండా చూడాలని, రోడ్ల వెంబడి ఎవరూ వాడేసిన ప్లాస్టిక్ గ్లాసులు, బాటిల్స్, తిని పడేసిన ప్లేట్స్ వేయరాదని, పర్యావరణాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీవో దేవరకొండ ఉమేష్, టిఏ అఖిల, సిఓ సత్యం, అన్ని గ్రామ పంచాయతీ ల కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

## మొక్కలను నాటండి..జీవకోటి రక్షణకు సహకరించండి

**- జిల్లా జడ్జి పి.నీరజ**

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ తోపాటు జీవకోటి రక్షణకు సహకరించాలని జిల్లా జడ్జి నీరజ పిలుపునిచ్చారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల జిల్లా కోర్టు ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.జిల్లా జడ్జి పి.నీరజ చేతుల మీదుగా మొక్కలు నాటారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల జిల్లా కోర్టు ఆవరణలో మొక్కలను నాటారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి నీరజ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలను నాటి సంరక్షించాలని తద్వారా వాతావరణ కాలుష్యాన్ని,ప్రాణకోటి జీవులను రక్షించిన వాళ్ళం అవుతామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి బాలామణి, అదనపు జిల్లా జడ్జి బి.పుష్పలత,రేంజ్ ఆఫీసర్ శ్రీహరి ప్రసాద్,జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధికార సంస్థ,సీనియర్ సివిల్ జడ్జి రాధికా జస్వాల్,పి.లక్ష్మణ చారి,జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్,సృజన,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జూపల్లి శ్రీనివాసరావు,లోక్ అదాల సభ్యులు చింతజి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల పేపర్ యూనియన్ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ

**సూర్య సిరిసిల్ల టౌన్**




ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సిరిసిల్ల పట్టణ న్యూస్ పేపర్ డిస్ట్రిబ్యూటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీ చౌక్ మీదిగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు.జిల్లా అధ్యక్షులు పోచంపల్లి రాజు మాట్లాడుతూ సైకిల్ మధ్య తరగతి కుటుంబానికి ఎంతో ఉపయోగమని సైకిల్ తొక్కడం వలన శరీరానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,సైకిల్ వాడకం వలన వాతావరణ కాలుష్యం ఉండదని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి మల్లేశం,ఉపాధ్యక్షులు తడక చంద్రశేఖర్, గౌరవ సలహాదారులు బైరి దేవదాస్,జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి ఏళ్లే రాజేంద్ర ప్రసాద్,కోశాధికారి గుడెల్లి నాగభూషణం, సంయుక్త కార్యదర్శి రాగుల వేణుగోపాల్ పాల్గొన్నారు.

## డయేరియా బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

డయేరియా బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రామగిరి ఎంపిడివో బద్రి శైలజ రాణి, మండల వైద్యాధికారి ప్రదీప్ లు అన్నారు. గురువారం హెల్త్ స్టాఫ్, ఆశా వర్కర్లు, ఏఎన్ఎం, అంగన్వాడీ లతో సమావేశం నిర్వహించారు. రాబోయే వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని, దోమలు, ఈగల వల్ల డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా లాంటి విష జ్వరాలు దోమల వల్ల ప్రబల కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి, వర్షాకాలంలో ఈగలు వాలిన ఆహారం తిని డయేరియా బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలపడం జరిగింది. ప్రతి మంగళ, శుక్రవారం లలో డ్రై డే పాటించాలని, కనీసం ప్రతి గ్రామ పంచాయతీలో 30 ఇళ్లలో అవగాహన కల్పించాలని తెలిపారు.



# ప్రతి ఒక్కరు మొక్కలను పెంచి పర్యావరణాన్ని కాపాడాలి

**- అఫిషియేటింగ్ జీఎం ఏం.రాముడు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రతి ఒక్కరు మొక్కలను పెంచి పర్యావరణాన్ని కాపాడాలని ఆర్జీ-2 అఫిషియేటింగ్ జీఎం ఏం.రాముడు అన్నారు. ఆర్జీ-2 ఏరియా జీఎం కార్యాలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అఫిషియేటింగ్ జీఎం ఏం.రాముడు పంచభూతాలైన గాలి, నీరు, నిప్పు, భూమి మరియు ఆకాశం మనిషి మనుగడ ఎంతో ముఖ్యమైనవనీ వాతావరణం కాలుష్యం ఎక్కువ అయితే చెట్లు పెరుగవని చెట్లు పెరగకపోతే మనకు సరైనా ఆక్సిజన్ ను పొందలేకపోతామని సకాలంలో వర్షాలు కురవక నీటి కష్టాలు ఏర్పడే అవకాశం ఉంటుందని, పర్యావరణ పరిరక్షణకు సింగరేణి యాజమాన్యం సింగరేణి వ్యాప్తంగా ప్రతి ఏటా తెలంగాణకు హరితహారం అనే కార్యక్రమాన్ని ప్రతి ఏరియాలో నిర్వహిస్తు ఉద్యోగులచే లక్షలాదిగా మొక్కలు



నాటించడం జరుగుతుందని, ఈ సంవత్సరం థీమ్ ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయండి మనం నివసిస్తున్న భూమి ని పరిశుభ్రంగా ఉంచుకొని భావితరాలకు అందించాలని, అందరూ మొక్కలు నాటి చెట్లను పెంచాలని అఫిషియేటింగ్ జనరల్ మేనేజర్ ఏం.రాముడు అన్నారు. సంస్థ చైర్మన్ %ూ% మేనేజింగ్ డైరెక్టర్ నేనావత్ బలరాం నాయక్ అందించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఉద్యోగులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన ఉద్యోగులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ పెద్ది నర్సింహులు, ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ మహేందర్, అధికారుల సంఘం వైస్ ప్రెసిడెంట్ పాల నరేష్, డిజిఎం (పర్సనల్ %ూ% అధికార ప్రతినిధి) ఎస్.అనిల్ కుమార్, సివిల్ డిజిఎం ధనుంజయ, పర్యావరణ అధికారి సురేష్ బాబు, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జే.సునీత, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, ఓసీపీ-3 పర్యావరణ అధికారి వేణు కుమార్, ఫారెస్ట్ అధికారి నవీన్ కుమార్, ఐటీ ప్రోగ్రామర్ అశ్వని, స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి, జీఎం ఆఫీస్ లో పనిచేస్తున్న సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం..

**- మున్సిపల్ కమిషనర్ లావణ్య**

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం సిరిసిల్ల పురపాలక సంఘ కార్యాలయంలో మొక్కల పంపిణీ కార్యక్రమం,పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ లావణ్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అనేది ప్రస్తుతం మానవాళికి చాలా అవసరమైన అంశం దానికి అనుగుణంగా అవకాశం ఉన్నచోట మొక్కలను పెంచాలని,నీడ ను ఇచ్చే చెట్లను కాపాడుకోవడం, బహిరంగ మల మూత్ర విసర్జనకు వ్యతిరేకంగా అందరికి మరుగుదొడ్లను నిర్మించుకునే విధంగా అవగాహన కల్పించడం,చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడవేయకుండా చెత్త బండికి ఇవ్వడం మన పరిసరాలను మనం శుభ్రంగా ఉంచుకోవడం లాంటి విషయాలపై పూర్తి అవగాహన కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ నరసింహ స్వామి,టౌన్ ప్లానింగ్ అధికారి సాయికృష్ణ,రెవెన్యూ ఆఫీసర్ రామ్ మోహన్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ స్వర్ణ లత,టీఎంసి మహాలక్ష్మి,మున్సిపల్ సిబ్బంది,మెప్మ సిబ్బంది, ఎన్జీఓ ఆర్గనైజే షన్ పౌర సేవ సమితి అధ్యక్షుడు బియ్యంకర్ శ్రీనివాస్,ప్రజలు పాలో న్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**- డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ కుమార్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ కుమార్ అన్నారు. రామగిరి మండలంలోని సుందిళ్ల గ్రామ పంచాయతీ లో




ఆయన పర్యటించారు. తనిఖీ లో భాగంగా గ్రామ పంచాయతీ రికార్డులను, పారిశుధ్య పనులను పరిశీలించి, గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా ఎటువంటి నిర్మాణ పనులు చేయరాదని హెచ్చరించడం జరిగింది. వర్షాకాల దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులను నిరంతరం సక్రమంగా చేయవలెనని గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ సిబ్బందిని ఆదేశించారు. గ్రామంలో నిరంతరం గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా ఇంటింటా చెత్త సేకరణ జరిపి సెగ్రిగేషన్ షెడ్ లో తడి చెత్తను, పొడి చెత్తను వేరు చేసి నాణ్యమైన సేంద్రియ ఎరువు తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శి మరియు మల్టీపర్పస్ సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. వైకుంఠధామం మరియు నర్సరీని సందర్శించి వాటరింగ్ సక్రమంగా చేయుట మరియు నీటి ఎద్దడి లేకుండా చూడాలని తెలిపారు. ఎస్ బిఎంలో భాగంగా సుందిళ్ల గ్రామంలో ప్రతి రోజు (20) మంది తగ్గకుండా గ్రామ వాసులు అకడమిక్ ట్రైనింగ్ ద్వారా సర్టిఫికెట్ పొందవలెనని పంచాయతీ కార్యదర్శి ని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు త్వరలో పాఠశాలలు పునఃప్రారంభం అవుతుండన్న గ్రామంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో బయోటెక్స్ ద్రావణం చల్లించడం, ఫాగింగ్ చేయాలని సూచించారు. తదుపరి పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటి పర్యావరణ ప్రాముఖ్యత ను గ్రామ పంచాయతీ సిబ్బందికి వివరించారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శి బి.రమేష్, గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోర్టు ఆవరణలో మొక్కలు నాటిన సీనియర్ సివిల్ జడ్జ్ వి.భవాని

**సూర్య మంథని**

మంథని కోర్ట్ కాంప్లెక్స్ ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి వి.భవాని మొక్కలు నాటారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం రోజు మంథని కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు,



కోర్టుల సిబ్బందితో కలిసి సీనియర్ సివిల్ జడ్జి వి.భవాని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కెవిఎల్ఏన్ హరి బాబు,ఉపాధ్యక్షులు కె.రఘోత్తం రెడ్డి,ప్రధాన కార్యదర్శి యం. సహేందర్ రెడ్డి, ఏజిపి. బి.ఆంజనేయులు,న్యాయ వాదులు కటకం శ్రీని వాస్, శశిభూషణ్ కాచె,అంజి యాదవ్ ,కోర్టుల సిబ్బంది పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్ విద్యార్థికు కృష్ణవేణి వికాస్ చేయూత

**- ఆల్ ఇండియా ర్యాంకర్ కు ఆర్థిక సహాయం**

**- 20వేల రూపాయలు అందజేసిన కళాశాల చైర్మన్**


**- నిరుపేద విద్యార్థులకు తోడ్పాటు అందించడమే లక్ష్యం**

**- చివరి శ్వాస వరకు ఎడ్యుకేషన్ సర్వీస్ అందిస్తా**

**- కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్ అండ్ డైరెక్టర్ డాక్టర్ జమున రవికుమార్ నాగండ్ల**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆల్ ఇండియా ర్యాంకర్ కు ఆర్థిక సహాయం అందజేసి కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్ డాక్టర్ రవికుమార్ నాగండ్ల మానవతా హృదయాన్ని చాటుకున్నారు. ఇటీవల విడుదల అయిన జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో కళాశాల విద్యార్థి రాచపల్లి



మోక్షిత్ 2835 వ ర్యాంకు సాధించిన నేపథ్యంలో పై చదువుల నిమిత్తం పేదరికం అడ్డు కాకూడదు అనే ఆలోచనతో 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో చైర్మన్, ప్రిన్సిపాల్ అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ... జేఈఈ అడ్వాన్స్ విద్యార్థికు కృష్ణవేణి వికాస్ చేయూత అందించడం అదృష్టంగా, బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. టాపర్లు పేదరికం అనే ఇబ్బందితో పై చదువులకు ఎలాంటి ఆటంకం ఏర్పడకూడదు అనే ఉద్దేశ్యంతో ఆర్థిక సహాయం చేశామని తెలిపారు. చివరి శ్వాస వరకు కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల రూపంలో ఎడ్యుకేషన్ సర్వీస్ అందిస్తా అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఏం.వెంకన్న మరియు లెక్చరర్లు, జేఈఈ అడ్వాన్స్ 2025 ఆల్ ఇండియా ర్యాంకర్ మోక్షిత్ మాతృమూర్తి పాల్గొన్నారు.

## కంది కట్కూరు ఎల్లమ్మ జాతర ఉత్సవాలు..

**- ఎడ్లబండ్ల, వాహనాల ప్రదక్షణలు.**

**సూర్య, ఇల్లంతకుంట.**

మండలంలోని కందికట్కూరు గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఎడ్ల బండ్ల,వాహనాలను ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆనవాయితీగా గ్రామంలో బండ్ల ను డప్పు సప్పుల మధ్య ఊరేగింపుగా వెళ్తూ యువకులు నృత్యాలు చేస్తూ ఆలయం వరకు చేరుకొని ప్రదక్షణ లు చేసి ఎల్లమ్మ తల్లి దేవత చూపు,దీవెనలు



ఎల్లప్పుడూ ప్రజలపై, రైతులపై వుండాలని, వర్షాలు స%శీ%వృద్ధిగా కురిసి పంటలు బాగా పండేలా కోరుకున్నారు.సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి ఆధ్వర్యంలో ఎస్సై కే.శ్రీకాంత్ గౌడ్, ఏ ఎస్సై, హెడ్ కానిస్టేబుళ్ళు ముందస్తు భారీ బందో బస్తు చర్యలు చేపట్టారు.



## నకిలీ విత్తనాలపై నిఘా

**- మండలంలో టాస్క్‌ఫోర్స్ బృందాలు**

**సూర్య కోనరావుపేట**

నకిలీ విత్తనాల విక్రయాలను నివారించడానికి అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. కోనరావుపేట మండలంలోని పలు విత్తన దుకాణాలలో పోలీసులు, వ్యవసాయ అధికారులతో కలసి మండల స్థాయి టాస్క్‌ఫోర్స్



బృందాలు విత్తన దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దుకాణాల్లో సోదాలు చేపట్టినట్లు వివరించారు. ఎలాంటి అనుమతులు లేకుండా రైతులకు విత్తనాలు విక్రయించినా, నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసగించినా వ్యాపారుల లైసెన్స్‌లు రద్దు చేయడంతోపాటు కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని టాస్క్‌ఫోర్స్ అధికారులు హెచ్చరించారు. దుకాణాల్లో విత్తన ప్యాకెట్లపై కంపెనీ పేరు, గడువు తేదీ, స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్కులు, సరైన పత్రాలు పరిశీలించినట్లు తెలిపారు. అలాగే వ్యాపారులు విక్రయాలకు సంబంధించిన రికార్డులను తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎక్కడైనా అక్రమంగా ఎరువులు, విత్తనాలు నిల్వ చేసినా, విక్రయించినా తమకు సమాచారం ఇవ్వాలని అన్నారు. నకిలీలపై ప్రభుత్వం కఠినంగా ఉందని, వ్యాపారులు ఎట్టి పరిస్థితిలో నకిలీ విత్తనాలు విక్రయించడం, ఎక్కువ ధరకు అమ్మడం లాంటివి చేయకూడదని స్పష్టం చేశారు.

## గ్రామీణ క్రీడలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందించాలి

**- ముగిసిన సిపిఎల్ 3.. విజేతలకు బహుమతులు.**

**- స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ అజీమ్**

**సూర్య చందుర్తి**

గ్రామీణ క్రీడలకు, క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సాహం అందించాలని చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ అజీమ్ అన్నారు.చందుర్తి మండల కేంద్రంలో మూడు రోజులుగా జరుగుతున్న సిపిల్ సీజన్ 3 టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అజీమ్ హాజరై గెలుపొందిన జట్లకు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, ప్రతిఒక్కరు క్రీడల్లో పాల్గొనాల న్నారు. తద్వారా శారీరకంగా దృఢంగా ఉండటానికి క్రీడలు దోహదపడుతుంద న్నారు.. గత కొన్ని ఏళ్లుగా గ్రామీణ ప్రాంతాలలో క్రీడా స్టేడియాలు ఏర్పాటు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైత న్నాయని అన్నారు.అనంతరం బహుమతుల దాత మర్రి రమేష్ , నిర్వాహకులు గుగ్గిళ్ళ సాగర్ ను ఆయన అభినందించారు.. ఈ కార్యక్రమంలో. నిర్వాహకులు , క్రీడాకారులు, పాల్గొన్నారు.



# నేటి నుంచి సింగరేణిలో ప్లాస్టిక్ వినియోగం పై సంపూర్ణ నిషేధం

### -ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా "ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలుకుదాం" అనే నినాదం తీసుకున్నారని, దీనిని అనుసరిస్తూ సింగరేణి హైదరాబాద్ కార్యాలయం తో పాటు సింగరేణి లోని అన్ని ఏరియాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని సంపూర్ణంగా నిషేధిస్తున్నట్లు సంస్థ చైర్మన్ మరియు ఎండీ నేనావత్ బలరాం నాయక్ సంచలన ప్రకటన చేశారు. ముఖ్యంగా ప్లాస్టిక్ బాటిల్స్ మొత్తానికే వినియోగించొద్దని స్పష్టం చేశారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురువారం ఆయన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటి తన సందేశమిచ్చారు. సింగరేణి సంస్థలో ఇప్పటికే పలు రకాల పర్యావరణహిత చర్యలు చేపడుతున్నామని, కొన్నిచోట్ల ప్లాస్టిక్ ను వాడటం మానేశారని ,అయినప్పటికీ ఈ ఏడాది ఇచ్చిన ప్రపంచ పర్యావరణ నినాదాన్ని అనుసరించి సింగరేణి కార్యాలయాలు, గనులు, డిపార్ట్ మెంట్ లలో ప్లాస్టిక్ తో తయారు చేసిన బాటిల్స్, ప్లేట్లు,




వస్తువులు తదితరాలపై ఇక సంపూర్ణ నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించారు. సంస్థలోని అధికారులను, కార్మికులు, ఉద్యోగులు దీనికి సహకరించాలని కోరారు. తమ ఇంటి వద్ద కూడా ప్లాస్టిక్ వాడకాలను తగ్గించాలని సూచించారు. పర్యావరణం పట్ల అభిమానంతో తాను ఇప్పటికే సింగరేణి వ్యాప్తంగా 19 వేల మొక్కల్ని నాటానని, దీనిని స్ఫూర్తిగా తీసుకొని సంస్థ డైరెక్టర్లు, ఇతర కార్మికులు కూడా మొక్కలు నాటడం ప్రారంభించారని ఇది ఎంతో సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం 3 మొక్కలు నాటాలని, అటువంటి ఆసక్తి గల వారికి సింగరేణి సంస్థ ఉచితంగా మొక్కలు పంపిణీ చేస్తుందని తెలిపారు. మూడు దశాబ్దాల క్రితం సింగరేణి ప్రాంతాల్లో ఎండాకాలం 50 డిగ్రీలకు పైబడి ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండేవని, సింగరేణి సంస్థ విస్తారంగా మొక్కలు నాటిన కారణంగా, ఆ మొక్కలు అడవులుగా పెరిగి వాతావరణ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పడిపోయాయని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ కు ఒడిశా రాష్ట్రంలో నైనీ బొగ్గు గని ఉన్న అంగుల్ ప్రాంతంలో 50 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నట్టు స్థానికులు తెలియజేశారని చెప్పారు కనుక అక్కడ కూడా పెద్ద ఎత్తున మొక్కలు నాటడానికి సింగరేణి సంస్థ సంసిద్ధమవుతోందని తెలిపారు. పర్యావరణం పై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి చైర్మన్ బహుమతులను అందజేశారు. అలాగే కార్యక్రమం లో పాల్గొన్న ఉద్యోగులకు జ్యూట్ బ్యాగుల్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్ ) ఎస్ డీఎం. సుభాని, జనరల్ మేనేజర్ (మార్కెటింగ్ )ఎన్.వి. రాజశేఖర్ రావు, ఇంకా వివిధ విభాగాల ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాంగ్ రూటులో వచ్చి బైక్‌ను ఢీ కొట్టిన లారీ

### - భార్యాభర్తలు మృతి
### - గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మూడు సంవత్సరాల పాప

**సూర్య సుల్తానాబాద్**



సుల్తానాబాద్ మండలం సుగ్లాంపల్లి వద్ద గురువారం సాయంత్రం రాంగ్ రూట్లో వచ్చిన లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఘటనలో భార్యాభర్తలు మృతి చెందారు. వివరాలలోకి వెళితే పాలకుర్తి మండలం రాంనగర్ కు చెందిన గుంటుపల్లి రాము(28), భార్య అనుష(26), కూతురు సహస్ర (3) తో కలిసి ద్విచక్ర వాహనంపై పెద్దపల్లి నుండి కరీంనగర్ వైపు వెళ్తుండగా సుగ్లంపల్లి స్టేజి వద్ద రాంగ్ రూట్లో అతి వేగంగా వచ్చిన లారీ వారు ప్రయాణిస్తున్న బైక్ ను ఢీకొట్టడంతో ఘటన స్థలంలోనే అనూష మృతి చెందగా తీవ్ర గాయాల పాలైన రామును స్థానికులు కారులో సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. ప్రమాదంలో గాయ పడ్డ పాప ను చికిత్స నిమిత్తం కరీంనగర్ కు తరలించారు. కాగా రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు ఇద్దరు మృతి చెందడం, తల్లిదండ్రులను కోల్పోయిన పాప ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తీరు అందరిని తీవ్రంగా కలిచివేసింది.ఘటనకు సంబంధించి 108 కు సమాచారం అందించగా స్పందించలేదంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్యాయత్నం

**సూర్యకోనరావుపేట**

అప్పుల బాధతో ఓ రైతు గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన అన్నవేని తిరుపతి (37) స్థానికంగా వ్యవసాయంతో పాటు పాడి గేదెలను పోషిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో ఇటీవల ఆర్థికంగా అప్పులు కావడంతో తీవ్ర మనోవేదనకు గురయ్యాడు.దీంతో ఇంట్లో ఉన్న గడ్డి మందును తాగడంతో గమనించిన భార్య లతిక స్థానికుల సహాయం తో ఎల్లారెడ్డి పేట లోని ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు.పరీక్షించిన వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో "వికాసిత్ కృషి సంకల్ప్ అభియాన్"

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని సుందిళ్ల, ఆదివారం పేట, కలవచర్ల గ్రామాల్లో వ్యవసాయ శాఖ, కెవికె రామగిరి ఖిల్లా సంయుక్త ఆధ్వర్యంలో "వికాసిత్ కృషి సంకల్ప్ అభియాన్" పేరుతో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన రైతు అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కు రైతులు సిద్ధంగా ఉండాలని సూచించారు. వివిధ పంటల వివరణ, కొత్త వంగడాలు, సహజ వ్యవసాయ పద్ధతులపై స్పష్టతనిచ్చారు. ముందస్తు సాగు విధానాలను పాటించడం వల్ల అధిక దిగుబడులు సాధ్యమవుతాయని తెలిపారు. భూసార పరీక్షలు తప్పక చేయించుకోవాలి అని దాని యొక్క ఆవశ్యకతను రైతులకు వివరించారు. పంట మార్పిడి, పచ్చిరొట్ట పంటల ఆవశ్యకతను రైతులకు వివరించారు. సేంద్రియ వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం దాని లాభాలను రైతులకు వివరించారు. అధీకృత విత్తన షాప్‌ల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని, విత్తన రశీద్‌ను భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. చీడపీడల నిరోధక విత్తనాలు, విత్తన శుద్ధి, రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించడం, సేంద్రియ ఎరువుల వాడకం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. పచ్చిరొట్ట ఎరువు పంటలు, పంట మొదటి దశ నుంచే యాజమాన్య విధానాలు, పురుగు మందుల అవసరానికి మించిన వాడకాన్ని నివారించాలని పేర్కొన్నారు. పాడి పశు మరియు పౌల్ట్రీ వ్యవసాయం ద్వారా ఆదాయం పెంచుకునే మార్గాల గురించి వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల వినియోగం మరియు వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు ఎలా పాటించాలో వివరించారు. అనేక మంది రైతులు పాల్గొని తమ సమస్యలను ప్రస్తావించగా, శాస్త్రవేత్తలు వారికి తగిన సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో కెవికె రామగిరి ఖిల్లా శాస్త్రవేత్తలు డా. శ్రీనివాస్, డా. కిరణ్, బి. నవ్య, హైదరాబాద్ (ఐసీఏఆర్) ప్రధాన శాస్త్రవేత్తలు డా. నిరంజన్, డా. విష్ణు రాజ్, డా. కల్పన, పౌల్ట్రీ రీసెర్చ్ శాస్త్రవేత్తలు, రామగిరి మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ , ఉద్యాన శాఖ అధికారి జ్యోతి, వ్యవసాయ విస్తరణ అధికారులు మౌనిక, అరవింద్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



## నర్మాలలో..రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

### - నర్మాల రైతు వేదికలో రైతులకు అవగాహన

**సూర్య గంభీరావుపేట 05**

గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలోని రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ఆరు అంశాలపై అవగాహన కల్పించారు. పంటలకు సరైన మోతాదులో యూరియా ఉపయోగించాలని, పచ్చిరొట్ట ఎరువులు వాడకం వర్మి కంపోస్ట్ పశువుల ఏరువు వాడటం అవసరమైన మోతాదులో రసాయనాల వాడకం సాగునీటి యాజమాన్యం కూరగాయల సాగు పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం వేప సంబంధిత పురుగుల మందులు వాడటం పంట మార్పిడి తో పాటు పలు రకాల అంశాలపై శాస్త్రవేత్తలు అన్నదాతలకు అవగాహన కల్పించారు. రైతుల సందేహాలు పంట రకాల పైన పంటల చీడపీడల పైన రైతుల సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు జి ప్రియదర్శిని, డాక్టర్ ఎ వెంకట్రామ్,మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్, వ్యవసాయ విస్తరణాధికారి బి. ప్రవీణ్, డి ముకుంద కుమార్, కళాశాల విద్యార్థులు నవ్య సుభాష్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి లారీలనుఅడ్డుకున్న రామడుగు గ్రామస్తులు.

**సూర్యరామడుగు**

రామడుగు మండలం చిప్పకుర్తి గ్రామ శివారు చెరువులోని నల్ల మట్టిని గత రెండు రోజుల నుండి రాత్రిపూట అక్రమంగా రామడుగు మండల కేంద్రం మీదుగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం రాత్రి రామడుగు గ్రామస్తులు ఓ కుల సంఘం పెద్దలు కలిసి అడ్డుకొని షానగర్ వరకు వెళ్లిన రెండు అక్రమ మట్టి రవాణా చేస్తున్న లారీలను అడ్డుకొని వాగు వద్దకు పోలీస్ స్టేషన్కు తీసుకు వెళ్తామని తీసుకువచ్చారు.ఈ సందర్భంగా వేసవి కాలంలో చెరువుల మట్టిని రాత్రిపూట నిబంధనలకు విరుద్ధంగా తరలింపు తరచూ జరుగుతుండడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాపోయారు... లారీలను పోలీస్ స్టేషన్ తరలిస్తారా లేదా అన్న విషయం గ్రామంలో రాత్రిపూట తీవ్ర చర్చ జరిగింది.



## ప్లాస్టిక్ సంచులను నిషేధిద్దాం

**సూర్య కరీంనగర్ టౌన్**

(హమారా ఉన్నత మార్గ్) హోమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్లాస్టిక్ సంచలను నిషేదిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం అనే నినాదంతో ముద్రించిన వాల్ పోస్టర్ ను ఎస్ఆర్ఆర్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ ఆశ్చర్య కల్వకుంట రామకృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ప్లాస్టిక్ సంచులను వినియోగించుకోవడం మానుకోవాలని తద్వారా పర్యావరణాన్ని రక్షించే విధంగా మనమందరం కూడా అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కల్వకుంట రామకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ రాజయ్య, టిజిసిజిటి ఏ స్టేట్ సెక్రటరీ సురేందర్ రెడ్డి, హోమ్ సభ్యులు శ్రీనివాస్, వేణుగోపాల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## మెగా కంపెనీ పై చర్యలు తీసుకోండి

### - అనుమతి లేకుండా చెరువు నీటిని ఖాళీ చేస్తున్న వైనం
### - చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కు రైతుల ఫిర్యాదు

**సూర్య పెగడపల్లి/ రామడుగు**

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నామాపూర్ గ్రామంలో జంగం కుంట చెరువు నుండి మెగా కంపెనీ వారు చెరువులోని నీటిని ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రికి రాత్రి పైపుల ద్వారా అక్రమంగా తరలిస్తున్నారు అని స్థానిక తాసిల్దార్ కు గురువారం రైతులు ఫిర్యాదు చేశారు. గత మూడేళ్ల నుండి గ్రామంలో కాలేశ్వరం లింకు టు పనులను మెగా కంపెనీ నిర్వహిస్తుంది.. ఈ క్రమంలో పైప్ లైన్ పనులు నిర్మిస్తున్న క్రమంలో తమ పనులకు ఆటంకం కలుగుతుందని ఉద్దేశంతో చెరువులోని నీటిని అక్రమంగా తరలిస్తున్నారు.. ప్రస్తుతం రోహిణి కార్తె ప్రవేశించడంతో ప్రస్తుతం రైతులు నారు పోసుకునే దశలోనే చెరువులోని నీటిని ఖాళీ చేస్తే చెరువు ఆయకట్ట కింద 200 ఎకరాలు ఎండిపోవడం ఖాయమని రైతులు వాపోయారు. చెరువులోని నీటిని ఖాళీ చేసిన మెగా కంపెనీ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మండల తాసిల్దార్ స్థానిక ఎస్సై లకు రైతులు ఫిర్యాదు చేశారు.

## కొత్తపల్లిలో ఘనంగా పర్యావరణ దినోత్సవం

**సూర్య కొత్తపల్లి**

కొత్తపల్లి పట్టణంలో సామాజిక సేవకులు చిట్కూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు యువకులు మొక్కలు నాటి పర్యావరణాన్ని ప్రతి ఒక్కరు పరిరక్షించాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవకులు పలువురు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలో అందే నాణ్యమైన

# విద్య పట్ల తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలి

### - కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రభుత్వ పాఠశాలలో అందే నాణ్యమైన విద్య పట్ల తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ బడిబాట కార్యక్రమం పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 10 కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, 7 ఆదర్శ పాఠశాలలు, 361 ప్రాథమిక పాఠశాలలో, 83 అప్పర్ ప్రైమరీ స్కూల్స్, 104 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ పరిధిలో విద్యా అందిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. బడి బాట కార్యక్రమం ద్వారా జూన్ 6 నుంచి జూన్ 19 వరకు ప్రభుత్వ పరిధిలో నడిచే వివిధ రకాల విద్యా సంస్థలో పిల్లలను జాయిన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో బడి బాట కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. గత సంవత్సరం బడిబాట కార్యక్రమం ద్వారా 2099 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరారని కలెక్టర్ గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే



విద్యార్థులకు మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నామని తెలిపారు. 10,186 మంది నిరక్షరాస్యులను ఉల్లాస్ కార్యక్రమం కింద రిజిస్ట్రేషన్ చేసి వారికి విద్య అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.3 నుంచి 14 సంవత్సరాలు వరకు వయసు ఉన్నవారు తప్పనిసరిగా పాఠశాలల్లో అడ్మిషన్ తీసుకోవాలని, ఆరోగ్య కారణాల వల్ల తీసుకోలేని పక్షంలో ఓపెన్ టెన్త్ పరీక్షలు రాయించాలని అన్నారు. 15 సంవత్సరాల వయసు ఉన్న వారిచే ఓపెన్ ఇంటర్ పరీక్షలు రాసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చేరే పిల్లలకు నాణ్యమైన విద్య బోధన అందుతుందని, ప్రభుత్వం ఇటీవల ఖాళీలను సైతం భర్తీ చేసిందని, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా అవసరమైన మౌలిక వస్తువులు కల్పించామని, విద్యపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించిందని అన్నారు.స్వశక్తి సహాయక సంఘాల సమావేశాల్లో కూడా బడిబాట గురించి చర్చించాలని కలెక్టర్ సూచించారు. జూన్ 12 న జరిగే సమావేశంలో అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, పిల్లల తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.గత సంవత్సరం హాజర శాతం అధికంగా ఉన్న విద్యార్థుల, మంచి ఫలితాలు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులను, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ను పాఠశాల ప్రారంభం సందర్భంగా సన్మానించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల లక్ష్యాలు తల్లిదండ్రులకు స్పష్టంగా తెలిసేలా ముందు రోజే తెలియజేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జెడ్ పి సి ఓ. నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, జి సి డి వో కవిత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ సంచులను నిషేధిద్దాం

**సూర్య కరీంనగర్ టౌన్**



(హమారా ఉన్నత మార్గ్) హోమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్లాస్టిక్ సంచులను నిషేధిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం అనే నినాదంతో ముద్రించిన వాల్ పోస్టర్ ను ఎస్ఆర్ఆర్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ ఆశ్చర్య కల్వకుంట రామకృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ప్లాస్టిక్ సంచులను వినియోగించుకోవడం మానుకోవాలని తద్వారా పర్యావరణాన్ని రక్షించే విధంగా మనమందరం కూడా అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కల్వకుంట రామకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ రాజయ్య, టిజిసిజిటి ఏ స్టేట్ సెక్రటరీ సురేందర్ రెడ్డి, హోమ్ సభ్యులు శ్రీనివాస్, వేణుగోపాల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## మెగా కంపెనీ పై చర్యలు తీసుకోండి

### - అనుమతి లేకుండా చెరువు నీటిని ఖాళీ చేస్తున్న వైనం

### - చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కు రైతుల ఫిర్యాదు

**సూర్య పెగడపల్లి/ రామడుగు**



జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నామాపూర్ గ్రామంలో జంగం కుంట చెరువు నుండి మెగా కంపెనీ వారు చెరువులోని నీటిని ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రికి రాత్రి పైపుల ద్వారా అక్రమంగా తరలిస్తున్నారు అని స్థానిక తాసిల్దార్ కు గురువారం రైతులు ఫిర్యాదు చేశారు. గత మూడేళ్ల నుండి గ్రామంలో కాళేశ్వరం లింకు టు పనులను మెగా కంపెనీ నిర్వహిస్తుంది.. ఈ క్రమంలో పైప్ లైన్ పనులు నిర్మిస్తున్న క్రమంలో తమ పనులకు ఆటంకం కలుగుతుందని ఉద్దేశంతో చెరువులోని నీటిని అక్రమంగా తరలిస్తున్నారు.. ప్రస్తుత రోహిణి కార్తె ప్రవేశించడంతో ప్రస్తుతం రైతులు నారు పోసుకునే దశలోనే చెరువులోని నీటిని ఖాళీ చేస్తే చెరువు ఆయకట్ట కింద 200 ఎకరాలు ఎండిపోవడం ఖాయమని రైతులు వాపోయారు. చెరువులోని నీటిని ఖాళీ చేసిన మెగా కంపెనీ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మండల తాసిల్దార్ స్థానిక ఎస్సై లకు రైతులు ఫిర్యాదు చేశారు.

## పెంచిన పేగు బంధం..మృత్యు పాసమయ్యింది

### - అల్లారు ముద్దుగా చూసిన తండ్రిని హతమార్చిన తనయుడు

### - గ్రామంలో విషాద ఛాయలు

**సూర్య,రాయికల్**



కని పెంచిన పేగు బంధం,కర్కసత్వంగా మారింది.కన్న తల్లి పసి ప్రాయం లోనే దూరమైన,అన్ని తానై,అల్లారు ముద్దుగా పెంచిన తనయుడే తండ్రి పాలిట శాపమై, యముడయ్యాడు.విధి వక్రించి మానసిక వికలాంగుడుగా మారిన తనయున్ని అష్ట కష్టాలు పడి అప్యాయతగా పెంచితే,అండగా ఉండాల్సిన సమయం లో ఆయుధం చేతపట్టి హతమార్చిన విషాద సంఘటన రాయికల్ మండలం మైత పూర్ గ్రామంలో చోటు చేసుకుంది.గ్రామస్తుల,పోలీసుల వివరాల ప్రకారం మైతాపూర్ గ్రామానికి చెందిన మృతుడు తోట్ల ఎర్రన్న( 65) అనునతని చిన్న కొడుకు తోట్ల మల్లేష్ గత కొంత కాలంగా మతి స్థిమితం సరిగా లేక మృతుని తో తరచుగా గొడవపడేవాడనీ, అంతేకాకుండా గురువారం ఉదయం అందాద మూడు నుండి ఆరు గంటల మధ్యలో మతిస్థిమితం సరిగా లేని నిందితుడు మృతునితో గొడవపడి గొడ్డలితో దాడి చేయగా,మృతుని తలకు,కాళ్లకు తీవ్ర రక్త గాయాలు అయ్యి మృతుడు అక్కడి కక్కడే మృతి చెందాడు.కాగా వారి కుల పెద్దమనిషి నాగుల గంగమల్లయ్య ఫిర్యాదు మేరకు రాయికల్ ఎస్సై సి.హెచ్.సుధీర్ రావు కేసు నమోదు చేయగా, జగిత్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై కృష్ణారెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.కాగా అల్లారు ముద్దుగా చూసిన తండ్రిని తనయుడు మానసిక స్థితి బాగోలేక హత మార్చడం పట్ల గ్రామస్తులు కన్నీటి పర్యంతం అయ్యారు.

## మర్యాద పూర్వకంగా జిల్లా కలెక్టర్ ను కలిసిన సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్.

**సూర్య కరీంనగర్**



ఇటీవల జరిగిన సిపిఐ జిల్లా మహాసభలో నూతనంగా సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన పంజాల శ్రీనివాస్ ను సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి పరిచయం చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ను పంజాల శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. పంజాల శ్రీనివాస్ విద్యార్థి దశ నుండే చురుకైన వాదని, విద్యార్థి,యువజన రంగాలలో పనిచేసి,పార్టీ లో జిల్లా కార్యదర్శి స్థాయికి ఎదిగాడని ప్రజా సమస్యల పై అధికారులు కలిసినప్పుడు స్పందించాలని కలెక్టర్ ను వెంకటరెడ్డి కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.

## పెరకపల్లెలో ఘనంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట..

### - పెద్ద ఎత్తున హాజరైన భక్తులకు మహా అన్న ప్రసాదం ఏర్పాటు...

**సూర్య కరీంనగర్ (సైదాపూర్)**



కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం పెరుకపల్లి గ్రామంలో గురువారం పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని గ్రామస్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి అర్చకులు పాలకుర్తి సుబ్రహ్మణ్య శర్మ ఉదయం నుండి ఆలయం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున హాజరైన భక్తులకు మధ్య పోచమ్మ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో పోచమ్మ తల్లి ఆలయం నిర్మించి విగ్రహ ప్రతిష్ట చేయడంతో గ్రామస్తుల్లో సంతోషం నెలకొంది. అనంతరం పెద్ద ఎత్తున హాజరైన భక్తులకు మహాఅన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పోతరాజు శ్రీనివాస్,ముత్యాల మల్లేష్ యాదవ్,ప్రముఖ డాక్టర్ పోతరాజు శ్రీనివాస్,పోతరాజు సుధాకర్,లచ్చయ్య, పోతరాజు ఎర్ర కర్ణాకర్, మల్లేశం,వేణు,వేణుగోపాల్,శ్రీనివాస్,లచ్చయ్య,కరుణాకర్,కనకయ్య,జక్కోజ్ కుమార్,నాగభూషణం,కానుగంటి బిక్షపతి,లక్కర్సు బుచ్చయ్య, కుమార స్వామి,పాపయ్య,రామూర్తి,సుదర్శన చారి, తిప్పని పోతరాజు, సదాశివ దేవయ్య, కరుణాకర్,రమేష్,అనిల్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగపర్చుకోండి

### - అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్.

**సూర్య రామడుగు**

రామడుగు మండలం శ్రీరాముల పల్లి చిప్పకుర్తి గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములపల్లి గ్రామంలో జరిగిన భూభారతి సదస్సుకు కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ ఆర్డీవో మహేశ్వర్ తో కలిసి హాజరయ్యారు.. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యలను భూభారతి చట్టంతో పరిష్కరించుకోవాలని రైతులకు సూచించారు.. ఈ సందర్భంగా రైతుల నుండి శ్రీరాములపల్లి గ్రామంలో 46 చిప్పకుర్తి గ్రామంలో 11 భూ సమస్యలపై రైతులు దరఖాస్తులు అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్ తాసిల్దార్ రాజేశ్వరి ఆర్ ఐ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## కొత్తపల్లిలో ఘనంగా పర్యావరణ దినోత్సవం

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి పట్టణంలో సామాజిక సేవకులు చిట్యూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు యువకులు మొక్కలు నాటి పర్యావరణాన్ని ప్రతి ఒక్కరు పరిరక్షించాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవకులు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగాఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు.

### - వృద్ధులకు అన్నదానం చేసిన కాంగ్రెస్ శ్రేణులు

**సూర్య రామడుగు**

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదినం పురస్కరించుకుని రామడుగు మండల కాంగ్రెస్ అధ్యక్షులు జవ్వాజి హరీష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరంవెలిచాల గ్రామంలోని స్పందన వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. అనంతరం మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజి హరీష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని భగవంతుని ఆశీస్సులతో భవిష్యత్తులో మరింత ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. వారి సారథ్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బొమ్మరవేని తిరుమల తిరుపతి మాజీ అలిగి చైర్మన్ ఉప్పుల అంజలి ప్రసాద్ కోల రమేష్ పంజాల శ్రీనివాస్ గౌడ్ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# క్షేత్ర స్థాయిలో ఓటర్ లిస్టు సర్వే చేయాలని కలెక్టర్ కు బిసి సంఘం నాయకుల వినతి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

క్షేత్ర స్థాయిలో ఓటర్ లిస్టు సర్వే చేయాలని జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం నాయకులు గురువారం కలెక్టరేట్ ఏవో షాధాబ్ హాఖీం కు వినతి పత్రం అందజేశారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో 50 వార్డులుగా విభజించి కొత్త అమెండ్మెంట్స్ ఆర్డినెన్స్ ప్రకారం 50 వార్డులుగా విభజించినందుకు హర్షం వ్యక్తం చేశారు. అయితే ఈ 50 వార్డులలో చనిపోయిన వారిని, స్థానికంగా లేని వారిని, రెండు చోట్ల ఓట్లు ఉన్న వారిని క్షేత్రస్థాయిలో అధికారులతో సర్వేలు చేయించిన తర్వాత తుది ఓటర్ లిస్ట్ లను తయారు చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో కూడా ఎన్నోసార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినా పెడచెవిన పెట్టినారు. కావున ఈసారైనా



క్షేత్రస్థాయిలో సర్వేలు చేపట్టి స్థానికంగా నివాసం ఉంటున్న వారిని మాత్రమే ఓటర్ లిస్టులో పేర్లను ఉంచవలసిందిగా విజ్ఞప్తి చేశారు. గతంలో ఉద్యోగరీత్యా బదిలీ అయిన వారి పేర్లను, గతంలో కిరాయి ఇండ్లలో కిరాయికి ఉన్న వాళ్ళ పేర్లను తొలగించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందరికీ అందించాలనే ఉద్దేశంతో ఈ సందర్భంగా విన్నవించారు. ఈ కార్యక్రమంలో బి.సి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎలుక భగవాన్ యాదవ్, బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అనుమల్ల సంజయ్ సామ్రాట్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, మేరు కుల సంఘం అధ్యక్షుడు రాపర్తి వినోద్, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపకార వేతనానికి ఎంపికైన విద్యార్థిని రిషిక

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పి. రిషిక నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ కు 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని రిషిక ఎంపికైంది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ గంగారం ఉపాధ్యాయ బృందం విద్యార్థినిని అభినందించారు.

## స్తంభం పల్లి సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**సూర్య బోయినపల్లి..**



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదినం సందర్భంగా స్తంభంపల్లి సాయిబాబా ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది...ఇట్టి కార్యక్రమంలో మ్యాన కరుణాకర్, వెంకట రమణారెడ్డి ఆలయ పూజారి మరియు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఇందిరా మహిళా శక్తి గ్రూపు కేటాయించిన క్యాంటీన్ ను గురువారం ఆసుపత్రి అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు. ఆసుపత్రికి వైద్య చికిత్సల కోసం వచ్చే వారి కోసం ప్రభుత్వ ప్రోత్సాహం, సబ్సిడీతో మహిళా క్యాంటీన్ ప్రారంభించడం జరిగిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, నుగిల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, ఉప్పు రాజు, బొంకురి అవినాష్, జెడల సురేందర్, దొడ్డుపల్లి జెగదీష్, తూముల సుభాష్, గుజ్జుల కుమార్, నమసని శ్రీనివాస్, ఆసుపత్రి జిల్లా సూపరింటెండెంట్ శ్రీధర్, డిస్ట్రిక్ట్ రూరల్ డెవలప్మెంట్ ఆఫీసర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడాలి - మొక్కలు నాటాలి

**- ఎంపీడీవో శంకర్ రెడ్డి**

**సూర్య కోనరావుపేట**



ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఎంపీడీవో శంకర్ రెడ్డి అన్నారు గురువారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో ప్రకృతి వనములో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లు ప్రగతికి మెట్లు అని చెట్లు లేకపోతే జీవం లేదని ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసర ప్రాంతాలలో మొక్కలు నాటాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎ పి ఓ శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## శివపార్వతుల కళ్యాణంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని గంగపుత్ర సంఘం వారి ఆధ్వర్య ంలో గంగమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని అమ్మ వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ అమ్మవారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలంటూ వేడుకొన్నారు.. తాత ముత్తాతల కాలం నుండి హైందవ సంస్కృతిని రక్షిస్తూ గ్రామాల్లో పోచమ్మ తల్లికి గ్రామ దేవతలకు బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. మూల వాగులో, ఆలయ పరిసరాల్లోకి మురికి నీరు కలవకుండా ,3 కోట్ల పైచిలుకు నిధులు వెచ్చించి పైపు లైన్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. భక్తుల సౌక్యార్థం బ్రిడ్జి నిర్మాణం కోసం 60 లక్షలతో ప్రభుత్వానికి నివేదికలు పంపడం జరిగిందని త్వరలోనే నిధులు మంజూరు ఏ పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.

## అమెరికాలో ప్రచార బోర్డు పై ఎమ్మెల్యే కి శుభాకాంక్షలు

**కొడిమ్యాల సూర్య**




కొడిమ్యాల గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు పురస్కరించుకొని చొప్పదండి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బైరిశెట్టి సంపత్, గడ్డం జీవన్ రెడ్డి, సింగిరెడ్డి వినోద్ రెడ్డి, అమెరికా లోని ప్రముఖ టైమ్ స్క్వేర్ బిల్లింగ్ పైన శుభాకాంక్షలు తెలుపుతు తమ అభిమానాన్ని చాటుకొన్నారు.

## మండలానికి రెండు ఆంగాన్ వాడి భవనం ల మంజూరు

**సూర్య - కథలాపూర్**



మండలానికి రెండు నూతన అంగాన్వాడి భవనం లు మంజూరు అయినట్లు బుద వారం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని దూలురు, సిరికొండ గ్రామాలకు నూతన అంగాన్వాడి భవనంలు మంజూరు కాగా ఈ జి ఎస్ పథకం నుండి రూ: 8 లక్షలు, పదిహేనవ ఆర్థిక నిధుల నుండి రూ: 2 లక్షలు, మహిళా శిశు సంక్షేమ శాఖ నిధుల నుండి రూ: 2 లక్షలు మొత్తం రూ 24 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని పెద్దపల్లి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. అన్న ప్రసన్నకుమారి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా డీఎంహెచ్వో ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ వెల్ నెస్ సెంటర్లలో సిబ్బంది మొక్కలు నాటారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో ప్లాస్టిక్ కవర్లను తొలగించారు. ప్లాస్టిక్ వాడ టం వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణ కోసం తమ వంతుగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఆరోగ్య కేంద్రాల సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అనేది అందరి బాధ్యత

**- రాయికల్ అటవీ శాఖ అధికారి భూమేశ్వర్**

**సూర్య,రాయికల్**



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయికల్ రేంజ్ అటవీ అధికారులు గురువారం ద్వి చక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. రేంజి కార్యాలయం నుండి ప్రారంభమైనటువంటి వాహన ర్యాలీ చింతలూరు అటవీ ప్రాంతం వరకు కొనసాగింది. అనంతరం అటవీ అధికారులు, చింతలూరు గ్రామస్తులు, స్కూల్ విద్యార్థులతో కలిసి చింతలూరు అటవీ ప్రాంతంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రాయికల్ అటవీ శాఖ అధికారి భూమేశ్వర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అనేది అందరి బాధ్యతని, ప్లాస్టిక్ నిర్మూలన గురించి విద్యార్థులు ,గ్రామస్తులలో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతలూరు సెక్షన్ ఆఫీసర్ ఎస్.మల్లన్న, బీట్ అధికారులు ఎం రమణా రెడ్డి, పాష, చంద్రశేఖర్, ఇలియాస్ కవిత, విజయ, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండగట్టు ఆలయంలో విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ తనిఖీలు

**సూర్యమల్యాల:**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీఆంజనేయస్వామి ఆలయంలో గురువారం కరీంనగర్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పి శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు సిఐ ప్రశాంత్ రావు నేతృత్యంలో తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులకు స్వామి వారి ప్రసాదం గా తయారు చేసే లడ్డు పులిహోర నాణ్యత వాటికి వాడే ముడి సరుకులను పరిశీలించారు. సరుకుల నిలువ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ఈ తనిఖీలు సిఐ ప్రశాంత్ రావు నేతృత్వంలో నిర్వహించారు.

## యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించి లక్ష్యాలను సాధించాలి

**-డైరెక్టర్(ఈఅండ్ఏం) డి.సత్యనారాయణరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించి లక్ష్యాలను సాదించాలని డైరెక్టర్(ఈఅండ్ఏం) డి.సత్యనారాయణ రావు అన్నారు. రామగుండం-3 ఏరియాలోని ఓసీపీ-2 ఉపరితల గనిలో డైరెక్టర్(ఇ&ఎం) డి.సత్యనారాయణ రావు గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా వారు ముందుగా వ్యూ పాయింట్ నుండి క్వారీలో నడుస్తున్న పనులను పరిశీలించారు. అనంతరం యంత్రాల వినియోగం తో పాటు, నిర్దేశించిన లక్ష్యాలను సాధించుటకు తీసుకుంటున్న భద్రతా చర్యలు, రూపొందించిన ప్రణాళికల వివరాలను రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు వివరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డి.సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఓ.బి (మట్టి వెలికితీత) రోజువారీ నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని, యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించి, బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకోవాలని, భద్రత తో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా సాధించడానికి ఉద్యోగులు కృషి చేయాలని, ఉపరితల గనిలో వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో వారితో పాటు ఏరియా ఇంజనీర్ వై.విజయశేఖరబాబు, ఎస్వోటు జిఎం యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ యం.వి.ఎన్. ఎ.చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, అధికారులు పులి మహేందర్, తేజ, షబ్బిరుద్దీన్, తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు. 100 రోజుల ప్రణాళిక ఒక్క మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదం లో భాగంగా సిఎండీఏ, కలెక్టర్ ఆదేశాల మేరకు అమృత మిత్ర, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని బంధం పల్లి చెరువు వద్ద, మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించేందుకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా మొక్కలు నాటాలని సూచించారు. పట్టణంలో ప్లాస్టిక్ వాడకం నిషేధించడం జరిగిందని తెలియజేశారు. అనంతరం మెప్మా ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సతీష్, అకౌంటెంట్ నాగవేణి, వార్డ్ ఆఫీసర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, జవాన్లు, మెప్మా ఆర్పీలు, ఓబీలు, ఎస్ ఎస్ జి, మహిళలు, వన మహోత్సవం సిబ్బంది పాల్గొన్నారు.